నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 15, ఏప్రిల్, 2024




## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



2లో

# తీగ లాగారు డొంక కదులుతుంది





- చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్నారు
- ప్రతి సారి ఇదే తంతు
- ఏ పని చేసినా అనుమతులు తీసుకోరు
- సింగరేణి వ్యవహారంపై ఆరా తీసిన జిల్లా మంత్రులు, అధికారుల తీరుపై ఆగ్రహం
- చట్టపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు గుస,గుస

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** తీగ లాగితే డొంక కదిలినట్లు ఒక్కొక్కటిగా సింగరేణి అనుమతులేని అక్రమ నిర్మాణాలు బయట పడుతున్నాయి. ముఖ్యంగా ఆదర్శ గ్రామ పంచాయితీగా ఓ వెలుగు వెలిగిన కిష్టారం పంచాయితీలోనే సింహ బాగం అక్రమ నిర్మాణాలు చేపట్టిన సింగరేణి యాజమాన్యం ఆ గ్రామ అభివృద్ధికి అడ్డుకట్ట వేసింది. ప్రతి పనిలో నిజాయితీ, నిబద్దత చాటుతామనే సింగరేణి సంస్థ ఒక సంపాదనలో మాత్రమే ఆ పదాలను వాడుకుంటుందని, ప్రజలకు మేలు చేసే విషయంలో మాత్రం విషం కక్కుతుందని మేదావులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీలో...

### వి.వి.సి సంస్థల అధినేత వంకాయల పాటి వీరయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి తుమ్మల

**వి. వి సి ట్రస్టు ద్వారా వైకుంఠ దామానికి ఉచిత వాహనాలు అందజేత**




2లో




ఖమ్మం (సూర్య బ్యూరో): వి.వి.సి సంస్థల అధినేత వంకాయలపాటి వీరయ్య చౌదరి 25వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘాటు దగ్గర వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## కృష్ణ మందిరానికి తలుపుల వితరణ

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 14, సూర్య న్యూస్**

సత్తుపల్లిలో పునర్నిర్మితమైన రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయానికి జవహర్ నగర్ నివాసులైన వ్యాసభట్టు శ్రీవాణి 1,16,000 రూపాయల విలువగల ఆలయ ముఖద్వార తలుపులను వితరణగా అంద చేసారు. తన భర్త వ్యాసభట్టు రామ్ కిరణ్ జ్ఞాపకార్థం ఈ తలుపులను వితరణ చేసినట్లు శ్రీవాణి తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. కమిటీ సభ్యులు ఈ సందర్భంగా శ్రీవాణికి అభినందనలు తెలిపారు.



2లో

## తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



2లో

## లోక్ సభ ఎన్నికల సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి




జిల్లా ఎన్నికల అధికారి వి పి గౌతమ్

2వ పేజీలో...

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



2లో

**ఖమ్మం సూర్య బ్యూరో**

ఖమ్మం నగరంలోని కుల,ప్రజా సంఘాలు,ఉద్యోగ,ఉపాధి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకుని వాడవాడలా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సి,బీసీ,ఎస్టీ,మైనార్టీ ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకను నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కృష్ణ రావు,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు భద్రు నాయక్, రామచంద్రయ్య, శ్వేతా, గుంతేటి వీరభద్రం, నజీమా తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





**ఖమ్మం,(సూర్య బ్యూరో):**
మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, వారు చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. చాలా దేశాల్లో రాజ్యాంగం కొత్త తరాలకు కాలం చెల్లినదిగా మారడంతో తిరిగి క్రొత్త రాజ్యాంగ రూపకల్పన చేశారని, మన భారత రాజ్యాంగం నేటికి అనుసరణీయంగా ఉండి, ఒక దిక్సూచి గా ఉందని అన్నారు. రాజ్యాంగం మేరకు క్రొత్త రాష్ట్రాలు, తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప మేధావి అని, రాజకీయవేత్త, సామాజికవేత్త, ఆర్థికవేత్త, గొప్ప స్కాలర్ అని కొనియాడారు. ఆయన ఎన్ని పుస్తకాలు రచించారని, విషయ పరిజ్ఞానంలో ఎంతో లోతుకు వెళ్లి, పరిశోధన చేసేవారని, అందరికి అర్థం అయ్యేలా ఆయన రచనలు ఉన్నాయని, మరెవ్వరూ ఇలా లేరని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రతి సంవత్సరం డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన ఒక పుస్తకం చదవాలని అనుకున్నానని, దీనిని అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితమే ఒక సందేశమని ఆయన అన్నారు. చిన్నతనంలో తాను పడ్డ కష్టాలు మరొకరు పడకూడదని, రాజ్యాంగంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన అన్నారు.

చాలా దేశాల్లో ఇప్పటికి అందరికి ఓటుహక్కు లేదని, రాజ్యాంగం లోనే అందరికి సమానత్వం, అందరికి ఓటుహక్కు కల్పించారని అన్నారు. కుల, మత, ధన, అక్షరాస్యత అని ఎలాంటి బేధాలు లేకుండా అందరికీ ఓటుహక్కు కల్పన ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలు ఇచ్చిందని, రాజ్యాంగం మనకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని, బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మనం రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు పటిష్ట చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, ఖమ్మం అర్బన్ పరిధిలోని ఖానాపూర్ సర్వే నెంబర్ 37 లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ చర్యలను తనిఖీ చేశారు. స్థలాలకు ఏర్పాటుచేసిన ఫెన్సింగ్, సిసి కెమెరాలు పరిశీలించారు. విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు కాకుండా చూడాలన్నారు. ఫెన్సింగ్ చేసి, రక్షణ చేసిన స్థలాల్లో స్థానిక పిల్లలు, యువతకు క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటు తదితర చర్యలు వెంటనే చేపట్టి, నిఘా పెట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు ఉన్నారు.





# వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుక..

### విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో....
ఖమ్మం విద్యుత్ సర్కిల్ ఆఫీస్ లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఎస్ఈ సురేందర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెక్నీకల్ డీఈ బాబూరావు,విజిలెన్స్ డీఈ వెంకటేశ్వర్లు, కన్ స్ట్రాక్షన్ డీఈ హీరాలాల్,కమర్షియల్ ఏడి సతీష్,స్టోర్ ఏడీఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ ఆధ్వర్యంలో...
ఆర్టీసీ న్యూ బస్టాండ్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్ఎం సిహెచ్.వెంకన్న అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర,భవాని ప్రసాద్,ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

### టిపిటీఎఫ్ ఆధ్వర్యంలో....
అంబేద్కర్ జయంతి సందర్భంగా టిపిటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




పి.నాగిరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్,రాష్ట్ర కౌన్సిలర్స్ ప్రసాద్ రావు,టి.వెంగళ రావు,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఘన నివాళి

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్..**
జెడ్పి ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి ర్పించిన బిజేపి ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జెడ్పి ప్రాంగణంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం కుమిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాలకు బహుజనులకు హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.

## వి.వి.సి సంస్థల అధినేత వంకాయల పాటి వీరయ్య చౌదరి వర్థంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి తుమ్మల



మొదటి పేజీ తరువాయి
అనంతరం వివిసి ట్రస్టు ద్వారా వైకుంఠధామానికి వాహనాలు ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరావు ,ఆళ్ల అంజిరెడ్డి ,మిక్కిలినేనీ నరేంద్ర ,నాదెండ్ల దీపక్ చౌదరి, పాలకుర్తి నాగేశ్వరరావు, లక్ష్మణరావు ,బోడ శ్రావణ్,వారి కుటుంబ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
సాధారణ లోకసభ ఎన్నికలు-2024 సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన లోకసభ ఎన్నికల సహాయక కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థుల సహాయార్థం సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో ఎన్నికల సంఘం నుండి పంపబడిన నామినేషన్ పత్రాలు అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు, వారికి నామినేషన్ పట్ల సందేహాల ఉంటే నివృత్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. పోటీ అభ్యర్థులు, ప్రపోజర్ల ఓటు ఉన్నది, ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్లు తెలుపుటకు ఏర్పాట్లు చేసినట్లు, నామినేషన్ తో జతపరచు పత్రాల పట్ల అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

## తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాదం అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సమాజానికి వఅంబేద్కర్ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాధికారం తెచ్చి అంటరాని తనాన్ని నిర్మూలించి న ఘనత వారిదే అని కొనియాడారు, వారి జయంతి సందర్భంగా కార్యకర్తలు స్వీట్లు పంచారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ , లీగల్ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, తెలుగుమహిళా అధికారప్రధినిది చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు క్రిష్ణప్రసాద్, బివి రాఘవులు, కూసుమంచి మండల అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు, వాసిరెడ్డి భాస్కర్ రావు , చావారామారావు, కర్ణాటి అశ్వనీకుమార్, చావా అజయ్, కర్ణాటి సీతారాములు , నల్లమల శ్రీనివాస్, దొడ్డా క్రిష్ణారావు, బొల్లికొండ హనుమంతు, రాయల రమేష్ , పాల్గొన్నారు.

## తీగ లాగారు డొంక కదులుతుంది

మొదటి పేజీ తరువాయి
సింగరేణి సంస్థ ఎదుగుదల కోసం సమీప గ్రామాలను నిట్టనిలువునా చంపేస్తూ, అక్రమ సామ్రాజ్యాన్ని ఏర్పరచుకుంటుందని అయా గ్రామాల ప్రజలు సంగరేణి సంస్థను చీదరించుకుంటున్నారు. సింగరేణి వస్తే బతుకులు బాగుపడుతాయనుకుని, భుములను అప్పగిస్తే నేడు బతుకులు ఆగమవుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలతో సింగరేణి యాజమాన్యం ఆదర,బాదరగా ఉరుకులు పెడుతూ, ఎక్కడ అధికారులు భవన నిర్మాణాలను అడ్డుకుంటారోనని ,ఎక్కడ అనుమతులు లేని భవనాలను కూలగోడతారోననే భయంతో స్థానిక శాసన సభ్యురాలిని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను కలిసి, తమను ఆదుకోవాలని ప్రాదేయపడుతున్నారని పలువురు అధికార పార్టీ నాయకులు చెప్పుకోవటం విశేషం. గతంలో కూడా ఇదే మాదిరి చేతులు కాలాక ఆకులు పట్టుకున్నారని, మరలా అదే తప్పు చేసి ఇప్పుడు ఆకులు కోసం వెతుకుతున్నారని కిష్టారం ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. సత్తుపల్లి కేంద్రంగా కోట్లు కొల్లగొడుతున్న సింగరేణి ఇక్కడి గ్రామాల అభివృద్ధికి సహకరించాల్సింది పోయి,చట్టాల పరంగా రావాల్సిన పన్నులు ఎగ్గొట్టి పబ్బం గడుపటం శవాల మీద పేలాలు ఏరుకున్నట్లు ఉందని అసహ్యంచుకుంటున్నారు. సుమారు రూ. కోటీ 50లక్షల పన్నులు ఎగనామం పెట్టి ఎవరికి లబ్ధీ చేకూర్చాలని, నిర్వాసిత గ్రామాలలో కనీస సౌకర్యాలు సైతం కల్పించటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### సింగరేణి అక్రమ నిర్మాణాలపై జిల్లా మంత్రులు ఆరా
గత కొన్ని రోజులుగా సింగరేణిలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై సూర్య పత్రికలో వస్తున్న వరుస కథనాలపై జిల్లా మంత్రులు ఆరా తీసి,అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విస్వసనీయ సమాచారం.తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచింనట్లు తెలుస్తుంది.

రేపటి సంచికలో మరో కథనం

సూర్య

సోమవారం 15 ఏప్రిల్ 2024

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:- వల్లభి గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సంకల్ప ఫౌండేషన్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువజన కాంగ్రెస్ నాయకులు బిచ్చాల అన్వేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమియా పిల్లలు కోసం గ్రామ యువకుల సహకారంతో ఏర్పాటు చేయటం జరుగుతుంది. మహనీయులు అంబేద్కర్ , జ్యోతిరావు పూలే, జార్జ్ రెడ్డి ల స్ఫూర్తి తో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు , రాబోయే రోజులలో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతాం అని తెలిపారు. అనంతరం అంబేద్కర్ కు పూల దండలు వేశారు. ఈ కార్యక్రమంలో గువ్వల సంగీతరావు, పిల్లుట్ల రమేష్ , పర్సగాని వెంకటేష్ ,నల్లగొండ నాగేశ్వరావు, పరికాపల్లి వినోద్, సూరపల్లి అనిల్, వెంకటేష్ , శీలం గోపి , లక్ష్మణ్ , చింతమల్ల మురళీ , ముత్యలరావు , జల్ల నాగేంద్రబాబు , మలీదు నాగరాజు , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, అభిమానులు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఏప్రిల్14)మండలంలోని పేరేపల్లి గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్ డి మౌలాలి వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పుకుని చేరారు. ఆదివారం మండల బిసిసెల్ అధ్యక్షులు బోళ్ల రమేష్ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సమక్షంలో ఎమ్డి మౌలాలి,కాలపాక ఆనందరావు,కాంగ్రెస్డ్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు మౌలాలి తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రదేశంలో కూడా పార్టీ గెలిచి పౌరులు అంది ప్రధానమంత్రి కావాలని ఆయన కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి ఉపేందర్,రొట్టమాకురేవు గ్రామానికి చెందిన కరెంటు వైండింగ్ మోటర్ మెకానిక్ కేతమ్మల శ్రీనివాసరావు, ఇరుపా రమేష్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టీకి వినతి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని నారాయణ పురం గ్రామం లోని పలు సమస్యలపై గ్రామ కాం గ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర సుధాకర్ ఆది వారం ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలతో పాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భట్టికీ అందించారు. భట్టి విక్రమార్కను కలిసిన వారిలో నాయకులు నర్శింశెట్టి నరేష్ వున్నారు.

# పుట్టినరోజు పురస్కరించుకొని సైకిల్ వితరణ




వైరాసూర్యమేజర్ న్యూస్:- ఆర్థికంగా వెనుకబడి చదువులో రాణించాలి ఉన్నత చదువులు చదువుకొని మంచి భవిష్యత్తుని ఏర్పాటు చేసుకోవాలనేసదుద్దేశంతో ఉన్నవారికి సహాయం చేయడంలో లయన్స్ క్లబ్ వైరా ఎల్లవేళలా ముందుంటుందని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక బాలాజీ టవర్స్ నందు సీనియర్ లయన్ సభ్యులు కొనతాలపల్లి వెంకట సుబ్బారావు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతరం లో తల్లి చనిపోగా తండ్రి నుండి సరియైన ఆదరణ లేక నాయనమ్మ ఇంటిలో నివాసం ఉంటు చదువు కోసం పక్క గ్రామమైన పెదగోపతి వెళ్లటానికి ఇబ్బంది పడుతున్న తిరుమల దాసు వెంకటేశ్వర్లకు చదువు ఆగిపోకూడదు అనే తలంపుతో లికొణతాలపల్లి వెంకట సుబ్బారావు కోటేశ్వరి దాతృత్వం తో సైకిల్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజి నాగేశ్వరరావు, డీసి. గజ్జల కృష్ణమూర్తి, గద్దె నీరజ, తాడికొండ రాము, కట్ల సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, పెనుగొండ రిషివర్మ, మహేష్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి భవిష్యత్తు చక్కగా ఉండాలని కోరినారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.!

### -ప్రపంచం మొత్తం జై భీమ్ నినాదం, -కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పొన్నేకంటి యాకూబ్



పాలేరు ప్రతినిధి(సూర్య మెజర్ న్యూస్) ఏప్రిల్ 14 ఖమ్మం రూరల్ మండలం, బారుగూడెం గ్రామంలో భారతరత్న ప్రపంచమేదావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు పొన్నెకంటి యాకుబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్విoచారు. ఈ వేడుకల్లో పొన్నెకంటి యాకబ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ బాటలో నడవాలి అన్నారు. నేడు ప్రపంచం మొత్తం జై భీమ్ నినాదం తో మారు మోగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రూరల్ మండల అధ్యక్షులు కొంపెల్లి మహేష్, మాజీ సర్పంచ్ పల్లెర్ల పాండు,తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగండ్ల ప్రసాద్,మాజీ ఉప సర్పంచ్ గంధసిరి రవి, సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు బిఆర్ఎస్ నాయకులు బొడ్డు వెంకటనారాయణ,పెద్ద గౌడు చామకూర వెంకటనారాయణ పొందూరి ఉపేందర్, బొడ్డు కొండల్, బొడ్డు ఉపేందర్, లింగాల వీరన్న, బొడ్డు మల్లయ్య, చంద్రయ్య, శ్రీకర రావు గ్రామ ప్రజలు,యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రక్తదానం శిబిరం విజయవంతం

### -అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో యువత రక్తదానం
### -మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత




వైరాసూర్యమేజర్ న్యూస్:- అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో గన్నవరం గ్రామంలోని యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం వైరా మండలం గన్నవరం గ్రామంలో రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం గ్రామంలోని యువతీ, యువకులు సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఒక మహిళలతో సహా మొత్తం 33 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ఎండాకాలంలో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ జయంతి రోజున మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన యువతను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కారుమంచి ప్రేమ్, కారుమంచి మనోజ్, మాగంటి సునీల్ , పెయింటర్ ప్రభాకర్, అబ్రహం, శీలం నవ్య, శీలం కృష్ణారెడ్డి, వేమిరెడ్డి సురెందర్, ఎస్.కే మస్తాన్, వెంకట రామాచారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెూటళ్లు, లాడ్జీలలో పోలీసుల విస్తృత తనిఖీలు:






**సూర్య ప్రతినిధి ఖమ్మం**

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఖమ్మం నగరంలోని హెూటళ్ళు,లాడ్జీల్లో శనివారం రాత్రి పోలీసులు తనిఖీలు చేపట్టారు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో ఎన్నికల ముందు తీసుకునే చర్యల్లో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు అనుమానిత వ్యక్తులు, సరైన పత్రాలు లేకుండా బసచేసే వారిని గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. హెూటళ్లు, లాడ్జీలలో బసచేసే వ్యక్తుల గుర్తింపు కోసం ఆధార్ కార్డులు ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని హెూటల్, లాడ్జీల యాజమానులకు సూచించారు.రిసెప్షన్, వెలుపలి ప్రాంతంలో సీసీటివీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,మైనర్లుకు గదులు ఇవ్వకూడదన్నారు.చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దని, అనుమానితుల వివరాలను వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి పుట్టినరోజు ఉత్సవాలు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 14, సూర్య న్యూస్**

అయ్యప్ప స్వామి పుట్టిన రోజు వేడుకలు స్థానిక శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏకశిల పదు నెట్టాంబడి మహా పడిపూజను ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు నిర్వహించారు.అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు, వందనపు సత్యనారాయణ, కమిటీ సభ్యులు దోసపాటి అమరలింగేశ్వర రావు, బొంతు శ్రీనివాసరావు, గుండు ఉమామహేశ్వరరావు, దురిసేటి శ్రీనివాసరావు, గుడిమెట్ల సోమేశ్వరరావు, ఇమ్మనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న సండ్ర



**సూర్య మేజర్ న్యూస్:-**

అయ్యప్ప స్వామి పుట్టినరోజు ఉత్సవాలు మార్చి 25 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ సభ్యులు అతిథులను శాలువాలతో సత్కరించారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**-ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జ్ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ ఖమ్మం పార్లమెంటరీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడాల నీ కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కులాలను మతాలను రెచ్చగొట్టి రామ మందిరం పేరుతో రెండు సార్లు అధికారం చేపట్టింది. వచ్చే ఎన్నికల్లో బిజెపికి చరమగీతం పాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను ఇప్పటికే ఐదు అమలు చేసింది. కాంగ్రెస్ పార్టీ నేతలు పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది .కాంగ్రెస్ పార్టీ నేతలపై ఫోన్ టాపింగ్ సైతం పెట్టి ఇబ్బందులకు గురిచేసిన రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది ఫోన్ టాపింగ్ చేసిన నేతలపై రాబోయే రోజుల్లో చట్టపరంగా చర్యలు ఉంటాయి వారికి సువ్వలు లెక్కపెట్టే రోజులు దగ్గరపడ్డాయి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారు . నీటిని స్టోరేజీ చేయటంలో విఫలమయ్యారు వేసవికాలంలో నీటి సమస్యను తెరమీదకు తెచ్చి ప్రజల వద్దకు వచ్చే ప్రయ త్నాలు చేస్తున్నారు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు గత ప్రభుత్వం లో అధికారం చేపట్టిన మంత్రులు సైతం భూ కబ్జాలకు పాల్పడ్డారు వారికి తగిన శాస్తి చూపిస్తాం అని హెచ్చరించారు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అన్ని పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, వైరా సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, లేళ్ళ వెంకట రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణా ప్రసాద్, పొదిల హరినాథ్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రాంపూడి రోశయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం, మరో మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి...

**-ఎంపీపీగా మండల అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్న నారపోగు.....**





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

సుదీర్ఘకాలంగా చింతకాని మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసి మండల అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకొని ప్రతి గ్రామంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న వందనం గ్రామానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. అతని మృద్దేహాన్ని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు.తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రత్యక్షణం అండగా ఉంటారని హామీ ఇచ్చారు. పొంగులేటి వెంట కాంగ్రెస్ నాయకులు డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్ రాయల నాగేశ్వరరావు కోట రాంబాబు కిలారి మనోహర్ మడుపల్లి భాస్కర్ గౌడ్ పలువురు నివాళులర్పించారు. ప్రతిక్షణం ప్రజా సేవ కోసం పరితపించే నాయకుడు నారపోగు వెంకటేశ్వరరావు మరణ వార్త తెలిసిన మండలంలోని పలు గ్రామాల లోని అతని అభిమానులు అతని భౌతిక కాయాన్ని చూసి కన్నీటి పర్వతమయ్యారు నారపోగు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని మండలంలోని వల పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి




**సూర్య ప్రతినిధి ఖమ్మం**

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం,జాతి నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన సేవలు అనితర సాధ్య మని అన్నారు. భారత రాజ్యాంగం పునాదులపైనే ప్రజాస్వామ్య మనం నిలబడడం జరిగిందన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు సతీష్, హెూనూక్ పాల్గొన్నారు.

# ఆశయాల కొనసాగింపే అంబేద్కర్కు ఘన నివాళి

- అంబేద్కర్ కృషి ఫలితమే రాజ్యాంగ ఫలాలు
- మతోన్మాదుల కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్. అబేద్కర్ జయంతి





కొత్తగూడెం యఔన్,సూర్య(మేజర్ న్యూస్)- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా అన్నారు. ఆదివారం నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 138 జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్, పోస్టాఫీస్ సెంటర్, బాబూక్యాంపు ఏరియాల్లోని అంబేద్కర్ చిత్రపఠాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అవమానాలు పొందిన చోటే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తిదాతగా, మహోన్నత నేతగా ఎగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరి స్ఫూర్తి అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని, ఆ రాజ్యాంగం ద్వారా లభించిన రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. నాటి సాంఘిక దురాఘతాలకు ఎదురొడ్డి దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశాడని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అందుకు త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, కె.రత్నకుమారి, ప్రజాసంఘాల నాయకులు నిర్మల, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, నాగరాజు, తాళ్ళ వెంకటేశ్వర్రావు, సత్యనారాయణ, గడ్డం సతీష్, బాజోజు రవి, దాట్ల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్



**- మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి**

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహోన్నత కీర్తి శిఖరమని మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పేర్కొన్నారు. మునిపాలిటీ పరిధిలో 6వ వార్డులోని రామవరం బస్టాండ్ సెంటర్ లో ఆదివారం జరిగిన డాక్టర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరమే ఆమె మాట్లాడుతు అంబేద్కర్ ఒక మహోన్నత శిఖరమని, భారతావని గర్వించదగ్గ వ్యక్తి అని కొనియాడారు. బావితరాలకు ఆయన అందించిన రాజ్యాంగం ఒక బాట గా మరి పిడిత ప్రజలకు బానిస బ్రతుకులకు విముక్తి కల్పించిన కీర్తి కిరీటమన్నారు. ఈ కార్యక్రమం లో టిబిజికెఎస్ నాయకులు కాపు కృష్ణ, పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ , మునిగడప వెంకన్న, తోగురు రాజశేఖర్, అశోక్, మేడి మురళీ కృష్ణ ,మెల్లం పురుషోత్తం, మూర్తి, రంగారావు, సురేష్, మురళీ,కనకయ్య, కనకరాజు, బరిగెళ్ళ బుపేశ్, జెట్టి మోహన్, షరీఫ్, గడ్డం రాజశేఖర్, వెంకట్, అబ్దుల్, కృష్ణ, రాజా, నగేష్, రామకృష్ణ, పర్మేశ్, రమణ, రాందాస్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**- నివాళులు అర్పించిన గొడిశాల రామనాథం.**



పినపాక సూర్య (మేజర్ న్యూస్) - బడుగు,బలహీన, మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, రాజనీతిజ్ఞుడు, భారత రత్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. మండలపరిధిలోని ఏడూళ్ల బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రామనాథం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఉన్నతమైన రాజ్యాంగ వ్యవస్థను నిర్మించడంలో,స్వాతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు,మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం గడపాలని ఆశించి భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని కాంక్షతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో అణిచివేతకు గురైన అనేక అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం, మహిళల హక్కుల కోసం పోరాటాలు చేసి రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.ఆ మహనీయుని ఆలోచన విధానాన్ని సమ సమాజానికి తెలియపరచడం కోసం కుల,మత, వర్గ రహిత ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ కన్వీనర్ ఎండీ భషీరుద్దీన్,మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరం రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు,ఎస్ టీ సెల్ మండల ప్రెసిడెంట్ యాలం బుజ్జిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గొట్టేముక్కల స్వతంత్రం రెడ్డి, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, టీపీవైసీ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్,కోడెం రామ్ మోహన్ రావు,నిట్టా వెంకటేశ్వర్లు,గుంటుపల్లి బిక్షపతి,నవ్వాతి శ్రీను, గోగ్గేల అబ్బయ్య, జిమ్మిడి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని



ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సామాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహానీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని, సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారన్నారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనసూర్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధికారి గన్యా , జిల్లా అన్ని శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పాల్గొన్న చైర్మన్ దమ్మాలపాటి**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక మున్సిపల్ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అజ్ఞానాంధకారాలను చీల్చుకుంటూ జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన ప్రపంచ మేధావి డా. బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.అసమానతలు లేని, ఆధునిక భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు, సమస్త వ్యవస్థల్లో సమాన హక్కులకోసం తన జీవితకాలం పరితపించిన ఆదర్శమూర్తి అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగానికి రూపమిచ్చి, నేడు అణగారిన వర్గాలు అనుభవిస్తున్న ఫలాలు అంబేద్కర్ తన మేధస్సుతో మదించి సమకూర్చినవేనని పేర్కొన్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి గ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్, వార రవి, కుమ్మరి రవీందర్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**– అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**
**– రాజ్యాంగ నిర్మాతకు పలువురు నివాళులు**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) – చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ ధారా వెంకటేశ్వరరావు, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుమారు 90 మంది యువకులు డ్రెస్ కోడ్ వేసుకొని జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యన్నపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బాబా సాయిబాబా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మోవ్ లో 1891 ఏప్రిల్ 14వ తేదీన జన్మించారని. వారి తల్లిదండ్రులకు అంబేద్కర్ 14వ చివరి సంతానం అని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం 1947లో దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తొలి మంత్రివర్గంలో న్యాయ శాఖ మంత్రిగా నియమితులయ్యారు. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్ కాంగ్రెస్ నేతృత్వంలో మొదటి న్యాయ మంత్రిగా పనిచేశారన్నారు. ఆ క్రమంలోనే ఆయన రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి ఛైర్మన్‌గా నియమితులయ్యారని డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ ఖాజా హుస్సేన్ (బాబా), కుక్కముడి తిరుపతి, కొండ్రు నాగరాజు, ఇరుకు రవీందర్, చాపలమడుగు వెంకటేశ్వర్లు, చాపలమడుగు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి కొదుమూరి దయాకర్, యువజన నాయకుడు సంక శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రాములు, చంటి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సత్తి నాగేశ్వరరావు, సూర వెంకటేశ్వర్లు, గుగులోత్ శీను, భూపతి రమేష్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, రాందాస్, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి ఇల్లందు ఏరియా లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి ఇల్లందు ఏరియాలోని జెకె కాలనీలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఏరియా జి.యం జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్గొనారు. మొదట అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారుఅనంతరం భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జన్మదిన పురస్కరించుకొని కేక్ ని కట్ చేశారు. ఈ సందర్భంగా జీ ఎం మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడని,అతను వేరే పిల్లలతో కలవకుండా,మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టారని,ఆయన దళితులపై అంటారానిత్తనాన్ని,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి మరియు రాజ్యంగ శిల్పి అని వారు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి,లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ(డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించరని,వారు న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని,ఆయన మొదట్లో న్యాయవాదిగా,అధ్యాపకుడిగా,ఆర్థికవేత్తగా పనిచేశరని,తరువాత భారత దేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ గారిని స్మరిస్తూ నృత్యరూపకాలు మరియు వ్యాస రచన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య,అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్,డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు,ఇతర విభాగాల అధిపతులు విజయ శేకర్ బాబు,క్రిస్టఫర్, చెన్నయ్య,సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సుధాకర్,కె.సాయి స్వరూప్,ఎస్టి ఏరియా ప్రెసిడెంట్ వి.కిషన్,గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కమిటి సభ్యులు బి.రామారావు,మేకలశంకర్, ఈర్య,ప్రభాకర్ ఇతర ఉద్యోగులు పాల్గొనారు.కర్ ఇతర ఉద్యోగులు పాల్గొనారు.




## మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) మండలంలో అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, గోలియా తండ పంచాయతీలో ఉన్న సేవాలాల్ మహారాజ్ ఆలయం ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఇస్లావత్ నామ నాయక్, బోడా బాలు నాయక్, రామచందర్, వీరన్న, బాలాజీ, బోడు గ్రామంలో బీఎస్పీ నాయకులు ప్రతాప్ , పలువురు అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రజలు చైతన్యవంతులై ఆశయం వైపు ప్రయాణం కొనసాగాలని, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ బిక్షం, వెంకన్న, భానోత్ ఇస్తారు, భారత్ భీమ, మేకల వెంకటయ్య, బొడ్డుపల్లి నరసింహారావు, కాళ్ల రంజిత్, అన్వేష్, గోవర్ధన్, బొంబాయి లక్ష్మయ్య, మెంతిన హేమంత్, ఎట్టి ప్రశాంత్, కుంపటి సంజయ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామికి జన్మదిన వేడుకలు

**– జన్మదినాన్ని పునస్కరించుకొని అన్నదాన కార్యక్రమం**
**– భారీ సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –చంద్రుగొండ మండల కేంద్రంలోని కంభంపాటి ప్రభు కాంప్లెక్స్ ఆవరణ ఎదురుగా అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి జయంతి పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలను అయ్యప్ప గురు స్వామి ఉన్నం నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పోకలగూడెం గ్రామంలో అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గ్రామ వీదుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులతో పాటు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –భారత రాజ్యాంగ రూపశిల్పి, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, భారతీయులకు పరిచయం అవసరం లేని పేరు అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం భారతీయుల గుండెల్లో పదిలంగా ఉంటుందని, ఆయన ఎవరో కాదు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఐటీడీఏ స్టాటిటికల్ అధికారి సురేష్ బాబు అన్నారు.ఆదివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ప్రాజెక్ట్ అధికారి మరియు సహాయ ప్రాజెక్టు అధికారి అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, దళితులు, మహిళలు, కార్మికుల, కర్షకుల, అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక ,ఆర్థిక, సాధికారత కోసం జీవితాంతం తపించి అలు పెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు, తదితర వర్గాలకు సమన్వయం జరిగేలా అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికి అగ్ర జ్వాలలు పేళ్ళు బూకుతునే ఉందని ,దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం, అలు పెరగని పోరాటం చేసిన మహనీయుడని, దళితుల పట్ల నాడు ఉన్న వివక్షల రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని ఆయన అన్నారు. కులాలు అనేది మనం సృష్టించుకున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా అంబేద్కర్ ఆశయాలు ఎవరు మార్చలేరని, బడుగు బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగ కూడదనే ఉద్దేశంతో వారికి కచ్చితమైన సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు భరోసాని, భవిష్యత్తు ఇచ్చేలా తన ఆరోగ్యం ను లెక్కచేయకుండా భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రూపొందించిన మార్గదర్శకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని, చదువే మనిషికి మూడో నేత్రమని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఈ దేశంలో జన్మించడం భారతజాతి చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, కొండ రెడ్ల అధికారి నరేష్, గురుకులం పర్యవేక్షకుడు కృష్ణార్జున, టీఏ శ్రీనివాసరావు, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సూచించిన మార్గం ఆదర్శనీయం





**ఇల్లెందు, సూర్య (మేజర్ న్యూస్)–**టి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు పట్టణం పార్టీ కమిటీల వారి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఏరియాలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా మనమందరం ఆయన సేవలను స్మరించుకోవాలని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ గ కృషి ఎంతో ఉంది అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత,న్యాయ కోవిదుడు,,బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, సమ సమాజ స్వాప్నికుడు,భారతరత్న డా.బి.అర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకు పునరంకితమవుదం అంటూ పిలుపునిచ్చారు. భారతదేశంలో అత్యంత ఎత్తైన 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.వారి కీర్తికి గుర్తింపుగా హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి గౌరవిస్తుందన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. వారు చూపిన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలు పని చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ సెక్రెటరీ, వసంతరావు,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి గిన్నారపు రాజేష్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు పివి కృష్ణారావు, అబ్దుల్లా జబ్బార్,అబ్దుల్ నబీ,పట్టణ మైనార్టీ నాయకులు. సర్దార్, చాంద్ పాషా, ఇల్లందు మండల కో ఆప్షన్ మెంబర్ ఘాజీ, మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, మండల ప్రచార కార్యదర్శి. గుడిబండ్ల శ్యామ్, విజయలక్ష్మి నగరం గ్రామ అధ్యక్షుడు చిన్నారి, పాల్గొన్నారు.

**–మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో**

భారతరత్న ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు. మెంతెన వసంతరావు, టేకులపల్లి మండల అధ్యక్షులు మెంతన ప్రభాకర్ మాదిగ పాల్గొని ప్రసంగించారు. భారతదేశ న్యాయశాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా భారత రాజ్యాంగ శిల్పిగా ప్రపంచంలో అత్యధిక 64 డిగ్రీలు పొందిన ఏకైక మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇంత గొప్ప మహనీయుని కన్నా భారత భూమికి నిజంగా జేజేలు ఈ మహనీయుని జయంతులను వర్ధంతిలను పండగలగా జరుపుకోవాలని భారతదేశ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ పాల్గొని ప్రధాన సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు ఎస్సై కు సెలవా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సమ న్యాయం చేకూర్చేందుకు కృషి చేసిన మహానీయుడని కొనియాడారు. ఆయన ఆదర్శాలు, ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆయనకు అందించే అసలైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలు సంఘాల నాయకులు, గ్రామస్తులు, అంబేద్కర్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**– నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – భారత రాజ్యాంగ నిర్మాత, అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పాటుపడిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. మండల పరిధిలోని మందలపల్లి ఎక్స్ రోడ్ లో, ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, దారా రంగారావు, పాలడుగుల అబ్బులు, ధర్మారావు, కాంతారావు, జారే అభిమాన సంఘం నాయకులకు ఎస్ కే , పాషా, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి

**– పట్వారి గూడెం లో భారీ అన్నదానం**

**–పాల్గొన్న ఎమ్మెల్యే జారే, జడ్పీటిసి పైడి**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – భారత రాజ్యాంగ రూపకర్త, బహుమక ప్రజ్ఞాశాలి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామ దళితవాడలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావులు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ క్రమంలోనే మాల మహానాడు మండల అధ్యక్షులు బొజ్జా రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలకు, వృద్ధులకు ఎమ్మెల్యే జారే, జడ్పీటిసి పైడి చీరలు పంపిణీ చేశారు. అనంతరం సుమారు 400 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ దిశలోనే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు సునీల్, ఇంజవరపు పండు, పెంకి లక్ష్మణరావు, పెంకి అఖిల్,పసుపులేటి సాంబశివరావు, బొజ్జా గాంధీ, దళిత సంఘం నాయకులు, ఎస్సీ కాలనీ వాసులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తిరుమలకుంటలో అంబేద్కర్‌కు ఘన నివాళి



అశ్వారావుపేట రూరల్, మేజర్‌న్యూస్)–మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామ కూడలిలో సిద్దెల రాము, కొత్తపల్లి సీతారామయ్య, గొల్లమండల అశోక్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేసారు. అంబేద్కర్ ఆశయాల్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, భారత స్వాతంత్ర్య పోరులో అంబేద్కర్ కృషి ఎంతో ఉందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాయని వారు కొనియాడారు. నేటి తరం యువత అంబేద్కర్ ఇలాంటి మహనీయున్ని ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు గొల్లమండల పవన్ కుమార్, ములకలపల్లి కిషోర్, బొడ్డు ప్రవీణ్ కుమార్, ములుగుమాటి సతీష్, మోటూరి రమేష్, మోటూరు ఏడుకొండలు, టీఆర్ఎస్ మండల సెక్రటరీ జుజ్జురి వెంకన్నబాబు, రెడ్డిమల్ల రాజు, జుజ్జురి రాంబాబు, పొట్టా నాగేంద్ర, పల్లెల రామలక్మయ్య, జుజ్జురి సత్యనారాయణ, కొనాకళ్ళ మోహనరావు, లైన్‌మెన్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి నాడు అమానుష ఘటన

- ఓ దళిత మహిళ కుటుంబానికి దారి లేకుండా రోడ్డు మూసివేత
- రోడ్డుకు అడ్డంగా ఇనుప పెంచింగ్ ఏర్పాటు
- స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు







**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)** –అంబేద్కర్ జయంతి నాడు చంద్రుగొండ మండలంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. కుల వివక్ష పై పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని సైతం వీడి. దళిత మహిళా కుటుంబ సభ్యులను అవమానపరిచే విధంగా వ్యవహరించిన తీరు పలువురిని ఆగ్రహం తెప్పించింది. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల మద్దుకూరు గ్రామానికి చెందిన దళిత మహిళా బూరుగు మనిషా, అదే గ్రామానికి చెందిన చింతల బాలకృష్ణ (బిసి) తో 2015 లో కులాంతర వివాహం జరిగింది. వీరు ఇరువురు 2020లో చింతల శివరామకృష్ణ వద్ద మూడు కుంటల భూమిని కుంట రూ 20 వేల చొప్పున రూ 60 వేలకు కొనుగోలు చేసి ఇంటిని నిర్మించుకున్నారు. కొనుగోలు సమయంలో వారికి ఇంటి ముందు పది అడుగుల రహదారి ఉందని దస్తావేజులో రాయడం జరిగింది. అంతవరకు బాగానే ఉన్నా వారం రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఈ భూమి తనదంటూ రహదారికి అడ్డంగా ఇనుప కంచెను ఏర్పాటు చేశాడు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లడానికి వీలు లేకపోవడంతో జరిగిన విషయాన్ని గ్రామపెద్దలకు తెలిపారు. గ్రామ పెద్దలు చెప్పిన సైతం ఆ వ్యక్తి వినకపోవడంతో ఆ కుటుంబం సభ్యులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఇదే విషయంపై కుటుంబ సభ్యులు చింతల బాలకృష్ణ, బూరుగు మనిషా, మాట్లాడుతూ... మాది ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ అని మేము 2015లో వివాహం చేసుకున్నాము. కూలి పనులకు వెళుతూ డబ్బులు పోగు చేసి 2020లో చింతల రామకృష్ణ వద్ద మూడు కుంటల భూమిని కొనుగోలు చేశాము. ఆ సమయంలో మా భూమికి దారి ఉండటంతో అక్కడ ఇంటిని నిర్మించుకున్నాం కానీ నేడు ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి, ఈ భూమి తనదేనంటూ మా ఇంటిలోకి వెళ్లకుండా ఇనుప కంచెను ఏర్పాటు చేశాడు. ఇదే విషయం గ్రామస్తులకు తెలిపిన కూడా గ్రామస్తులు సైతం అగ్రిమెంట్ ప్రకారం దారి ఉందని చెప్పిన ఎంతకు వినడం లేదు. అంతేకాకుండా నువ్వు దళితురాలివి నువ్వు మా ఇళ్ళ మధ్య ఉండటం ఎంది అని అవమాన పరిచే విధంగా మాట్లాడి. నన్ను తీవ్రంగా అవమానపరిచారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. దళితులమైతే ఊర్లో ఉండకూడదా ఉంటే ఇలా అవమాన పరుస్తారా.. మా ఇంట్లో మేమున్నా కూడా మాకు అవమానాలు తప్పడం లేదని ఆవేదన చెందింది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు కలగజేసుకొని మా ఇంటికి వెళ్లే రహదారిపై ఏర్పాటు చేసిన ఇనుప కంచెను తొలగించి మాకు న్యాయం చేయాలని. లేనిపక్షంలో మా కుటుంబ మొత్తం ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామంటూ తెలిపారు. ఫిర్యాదు అందుకున్న సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి, రోడ్డుకు అడ్డంగా వేసిన కంచెను పరిశీలించారు. అనంతరం ఇరు వర్గాలతో మాట్లాడి డాక్యుమెంట్లును పరిశీలించారు. అనంతరం గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు.

# సోంపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం సోంపల్లి గ్రామంలో వందలాది మంది ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు మాజీ జెడ్పిటిసి సభ్యులు భూపల్లి నరసింహారావు చర్ల ఎంపిడిఓ ఈదయ్య బోళ్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిధులకు హాజరై మాట్లాడుతూ ఆనాటి తరంలో ప్రపంచ మేధావిగా అవతరించి నేటి తరానికి బంగారు భవిష్యత్తును అందించిన మహానుభావుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అన్నారు. ఎంతో పోరాటం చేసి హక్కుగా కల్పించిన ఓటు హక్కును అమ్ముకోకుండా రాజ్యాధికారాన్ని సాధించాలన్నారు. అప్పుడే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎన్నో కలలు కన్నా వాటిని మనం నెరవేర్చినట్లు అవుతుందని తెలిపారు. మారుమూల ప్రాంతమైన సోంపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతిని ఇంత ఘనంగా నిర్వహించేందుకు కలిసికట్టుగా పనిచేయటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ముందుండాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, గాదె నర్సిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, మాజీ వార్డ్ నెంబర్ కనుక సీతయ్య, ధనుగూరు నాగేశ్వరరావు, కేసుపాక రమణ ,కాకర్ల రమణయ్య, పసుపులేటి సత్యనారాయణ, నస్కూరు లక్ష్మీనారాయణ, గండూరి అజయ్, పెంకె శ్రీనివాసరావు ,పొందు నడి బిక్షం,బొరెం సంపత్ కుమార్, పండగ వెంకటేశ్వర్లు,ఇరుగు చంటి, తోకల శ్రావణ్ కుమార్, తోకల లక్ష్మీనారాయణ, పండగ రాంబాబు, పత్రికా విలేకరులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, బర్ల చంటి పండగ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం టిఎన్జీవో ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ కార్యాలయం భద్రాచలం నందు 133వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ప్రెసిడెంట్ డెక్కన్ నరసింహారావు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రదాత, రాజనీతిజ్ఞుడు, స్ఫూర్తిదాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితంగానే స్వతంత్ర సిద్ధించిందని, ఆట్టి స్వతంత్రా భారతదేశానికి దశ దిశ దిక్సూచిని చూపించిన రాజ్యాంగ విధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, భారతదేశంలో జన్మించిన ప్రతి పౌరుడు గుర్తుంచుకోవలసిన మహెూన్నత వ్యక్తుల్లో అంబేద్కర్ ఒకరిని, వారి సేవలు భారతదేశంలో అన్నిర్వచనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ సభ్యులు ఇగ్గిడి మధు మరియు కార్యవర్గ సభ్యులు ఈలప్రోలు కృష్ణ నాగబత్తుల శ్రీనివాస్, కోటిపల్లి రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదానం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా టేకులపల్లి మండల అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్త బృందం, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న ఇల్లందులో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

– పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ హరిప్రియ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాబాద్ పార్లమెంటరీ ఇల్లందు నియోజకవర్గ పరిధిలోనీ ఇల్లందు మండలం,టేకులపల్లి, కామేపల్లి, ఇల్లెందు టౌన్ ముఖ్య నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశం ఈనెల 16న స్థానిక పాత బస్టాండ్ లోని అయిత ఫంక్షన్ హాల్లో జరుగుతుందని మాజీ శాసనసభ్యురాలు , నియోజకవర్గ పార్టీ ఇంచార్జి బానోత్ హరిప్రియ తెలిపారు.రాష్ట్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆమె సూచించారు.ఈ సమావేశానికి మహబూబాబాద్ పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్, ఎమ్మెల్సీ తాత మధు, మహబూబాబాద్ జిల్లా జెడ్ పి చైర్ పర్సన్ ఆంగోత్ బిందు ,మాజీ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ పౌండర్ దిండిగాల రాజేందర్, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. పార్టీ యువజన, మహిళ, కార్మిక విభాగాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని ఆమె కోరారు.

# దళిత హక్కుల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్





**-కల్లూరు అంబేద్కర్ ఫౌండేషన్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు :**

**-అంబేద్కర్ సేవలు అభినందనీయం :మంత్రి పొంగులేటి**

**-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ముప్వా :**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (15) :**

పట్టణంలో గల అంబేద్కర్ నగర్ కాలనీలో అంబేద్కర్ ఫౌండేషన్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు, డాక్టర్ మట్టా, రాగమయి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్ మట్టా,దయానంద్ విజయ్ కుమార్ లు ఖమ్మం మాజీ డి సీ సీ బి చైర్మన్ ముప్వా, విజయ్ కుమార్లు అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను వారు నెమరు వేసుకుంటూ, మాట్లాడుతూ , ఇంటరెస్టింగ్ సామాజిక శాస్త్ర అధ్యయనంలో రెండు బలమైన అంశాలు అంబేద్కర్ ముందుకు వచ్చాయని ,ఒకటి కులం ,అస్పృశ్యతా నివారణ రెండు స్త్రీ విముక్తి. స్త్రీ అనగానే ఆయన భారత సమాజంలో స్త్రీకి వేయబడిన సంకెళ్ళను పరిశోధించారని .అందులో బాగంగా,రాజ్యాంగం ద్వారా ఆ సంకెళ్ళను బద్దలు కొట్టారని. పురుషుడితో సమానంగా అన్ని హక్కులూ స్త్రీకి ఆయన ఇచ్చారని,హిందూ కోడ్ బిల్లుతో సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు కూడా కలుగజేశారని,ఆయన నిర్మించిన భారత రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య లౌకిక, సామ్యవాద భావాలు, మానవాతాభ్యుదయానికి, మరిన్ని బాటలు వేస్తున్నాయని, ఒక దేశంలో ఒకరికి నీళ్ళు తాగే హక్కు ఉండడం, మరొకరికి ఆ హక్కు లేక పోవడం ఏమిటి అని,ప్రకృతి శక్తుల మీద అందరికీ హక్కు ఉంది కదా అని నిగ్గు తేల్చాడు . బి ఆర్ అంబేద్కర్. తనను వెంటాడిన అన్ని రుగ్మతల మీద పోరాడి, ఆ అణచి వేతల నుండి తన వారందరినీ బయట పడవేసే చట్టాలు చేసే దశకు చేరాడు. దళితులను విద్యా వ్యవస్థలోకి రానివ్వకుండా, ఉండడానికి ఒకప్పుడు హిందూ సమాజం అనేక ఆంక్షలు పెట్టిందని, అట్టి వారిని పాటశాల బయటే కూర్చోపెట్టారని ,నల్ల బల్ల దగ్గరకు వెళ్ళితే అపహాస్యం చేశారని ,జీవితంలో ప్రతి క్షణం తన వంటి వారు ఎటువంటి కష్టాలు, అవమానాలు, ఎదుర్కొంటున్నారో ఆయనకు తెలుసునని. పాటశాలలో పై కులాల పిల్లలతో కలిసి కూర్చోనివ్వలేదని,ఒక మూల ఒంటరిగా కూర్చోవాలని ,దాహమైతే ఇతర పిల్లల్లాగా కుళాయి తిప్పి నీళ్ళు త్రాగేయటానికి వీల్లేదని అప్పట్లో దళితులపై యెన్నో ఆంక్షలు పెట్టారని వారు తెలిపారు. అంతే కాకుండా,అతని బట్టలు ఏ చాకలీ ఉతకటానికి ముందుకు రారని,. ఏ మంగలీ తనకు సవరం చేయటానికి ఇష్టపడరని,దళితులకు చదువే వద్దు అన్న దశ నుండి ఇంతకంటే చదవ గలిగిన వారు లేరు అని నిరూపించారని వారు అన్నారు. చదువు అంటే జ్ఞానమని, సమాజ పరిమాణాన్ని నిర్దేశించేదని, జ్ఞాన స్రవంతి అని, వ్యక్తిగత శిల్పమని నిరూపించాడు.ఈ దృష్టిలో ఆయన జీవితంలో జరిగిన ఒక సంఘటన గురించి ప్రముఖంగా చెప్పుకోవాలని ,బరోడా మహారాజు శాయాజీరావు గైక్వాడ్ ఇచ్చిన ఆర్థిక సహకారంతో డా బి ఆర్ అంబేద్కర్ అమెరికా వెళ్ళి ఎంఎ, డాక్టరేట్ డిగ్రీని సంపాదించారని. అలాగే లండన్ వెళ్ళి న్యాయశాస్త్రం, ఆర్థికశాస్త్రం, చదువుతున్నప్పుడు ఉపకార వేతనం ఇచ్చే కాలం పూర్తయిందని ,తిరిగి వచ్చేయమని వర్తమానం పంపారు. అది 1917 సంవత్సరం. ఆయన తిరిగివచ్చి ఒప్పందం ప్రకారం బరోడా ప్రభుత్వంలో పని చేయటం ప్రారంభించారు. ఆయనను వాళ్ళు చూసిన తీరు ఘోరమని ఆఫీసులో చిన్న ఉద్యోగులు కూడా అవమానించేవారని , అతి దారుణంగా కించపరచినట్లు మాట్లాడేవాల్లని , ఫైళ్ళు ఆయన ముఖం మీద విసిరే వాళ్ళుని,ఎవరూ అప్పట్లో మంచి నీళ్ళు ఇచ్చే వాళు ళ్ళ కాదని,ఎక్కడా వుండలేని పరిస్థితి అని వారు తెలిపారు. ఇది ఇలా ఉండగా,పేరు మార్చుకుని 'పార్శీ'లు వుండే ప్రాంతంలో వుండవలసి వచ్చిందని నిజం బయట పడగానే చంపేస్తామని ,పార్శీలు వేసేవారు కూడా బెదిరించేవారని ,ఎంతో సంస్కారం, మంచితనం ఉన్న మనిషి కేవలం 'అస్పృశ్యుడు' అన్న నెపంతో ఇన్ని కష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. కత్తులు, కర్రలు పట్టుకుని వున్న డజను మంది పార్శీయుల ముందు నిస్సహాయంగా నిలబడి, మోకాళ్ళతో, చేతుల్తో నిలబడి పాకుతూ క్షమించమని, ప్రాధేయపడిన సంఘటన ఎప్పటికీ మర్చిపోలేనిదని వారు అన్నారు. వీటన్నింటిని అధిగమించి ఇతర దేశాల్లో అత్యున్నతమైన చదువులు చదివినా భారతదేశం ఆయనను గౌరవించే స్థితిలో లేదని అన్నారు.ఇంగ్లండు, అమెరికాలలో ఉన్నత విద్య అభ్యసించిన అయిదు సంవత్సరాలలో తానొక అస్పృశ్యుడనని ఆయనకు అనిపించలేదు. కాని భారతదేశంలోకి అడుగుపెట్టగానే సాంఘిక వ్యవస్థలో తన గుర్తింపు అస్పృశ్యుడని ,కుల హీనుడనే గాని ,మనిషిగా కాదన్న సత్యం ఆయనను కలచివేసిందని బరోడా సంస్థానంలో తనకు జరిగిన అవమానం, తనకు ఇల్లు ఇవ్వని దుస్థితి ఆయన్ను ఎంతగానో వేధించిందని ,వ్యక్తిగతంగా ఎంత ఎదిగినా కూడా ఈ మన సమాజంలో మార్పు రానిదే తన లాంటి వారి బతుకులపై వివక్ష మారదని ,సాంఘిక బాని సత్వంలో వున్న అనేక కులాలు కూడా దళితులను అస్పృశ్యులుగా చూసి ఆనందిస్తున్నారు. వారి పైన హిందూ మతభావాలు, కులభావాలు, అస్పృశ్యతా భావాలు బలంగా పని చేస్తున్నాయని, వాటిని పోగొట్టే పునాదికి కృషి ప్రారంభించాలని ఆయన భావించేవాడు. భారతీయ సాంఘిక జీవనంలో అస్పృశ్యులు ప్రత్యేక జాతి. తన ఆలోచన ప్రకారం భారత్‌లోని నిజమైన సాంఘిక విభాగాలు 1.స్పృశ్యులైన హిందువులు 2. అస్పృశ్యులైన హిందువులు 3. ముస్లిములు 4.క్రైస్తవులు 5.పార్శీలు 6.యూదులు. ప్రభుత్వంలో ఈ ఆరు జాతులకు తప్పకుండా ప్రాతినిధ్యం వుండాలని, వాదించారు. జనాభాలో వర్గ శాతాన్ని బట్టి ఓటు హక్కు నిర్ణయించాలని,వాస్తవిక జీవితంలో అస్పృశ్యులైన వారిని జాలి చూపవలసిన దీనులుగా భావిస్తున్నారని, తప్ప వారిని రాజకీయ ప్రణాళికల్లో చేర్చటం లేదని అసలు వారిని వ్యక్తులు గానే పరిగణించటం లేదు. 'బానిస అంటే ఎదుటి వారికి లోబడి తన నడవడికను మార్చుకొనువాడు' అని చెప్పుకుంటే అస్పృశ్యులను మించిన బానిసలు ఎవ్వరూ వుండరని. వారి కులం గురించి వారెప్పుడూ ప్రశ్నించలేదని ,వారి పరిస్థితులు మెరుగుపడాలని వారు కోరనూ లేదని. వారి దీనస్థితికి వారి పుట్టుకే కారణం అని భావించారు .తప్ప, వారి కర్మను ఎవరైనా మార్చగలరని కూడా వారికి తెలియదని అన్నారు.మానవులందరూ ఒకే రకం గానే పుట్టారని గాని, వారికింతకు మించిన జీవితం వుంటుందని గాని, లేక సాధించవచ్చునని గాని ,వారికి తెలియదు. మిగతా సమాజంలో వాళ్ళు భాగం కాలేరు.ఎప్పటికీ కాలేరు. ఈ కుల వ్యవస్థ వారి వ్యక్తిత్వాలను ఎదగకుండా ఆపివేస్తుంది. వాళ్ళు శృంఖలబద్ధులై పోతున్నారు. వాళ్ళు బాగుపడే అన్ని ద్వారాలు మూసుకుపోయాయని పౌర హక్కుల్లేవు. వ్యాపారాలు చేసుకోవటానికి వీల్లేదు. ఉద్యోగాల్లో చేరటానికి వీల్లేదు. ప్రభుత్వంలో ప్రాతినిధ్యం లేదు. హిందూ సమాజంలో భాగమే అయినా, మిగతా వారి కున్న పౌరహక్కులు వారికి లేవు. జనాభాలో అధిక శాతమే అయినా సాంఘిక మత హక్కులు లేవు. ఈ వాస్తవానికి మరో కోణం వున్నట్లు అంబేద్కర్ గమనించాడని కొలంబియా విశ్వసీవిద్యాలయంలో డాక్టరేట్ డిగ్రీ కోసం చదువుతున్నప్పుడు ఒక సదస్సుకు తన పరిశోధనా పత్రం సమర్పించాడని 'భారతదేశంలో కులాలు, వాటి నిర్మాణం, పుట్టుక అభివృద్ధి' అనే ఆ పత్రం భారత కుల వ్యవస్థపై అద్భుతమైన పరిశోధ నాంశాన్ని వెల్లడించిందని అన్నారు. బరోడా వదిలి వెళుతూ, ఈ అస్పృశ్యతా శృంఖలాల నుండి బయట పడాలని తీవ్ర ఆలోచనలు ప్రారంభించాడు. హక్కుల పోరాటంబరోడా నుంచి రాగానే అంబేద్కర్ ముంబాయి లోని సైడెన్ హామ్ కళాశాలలో ఉపాధ్యాయుడుగా చేరాడని బ్రిటిషు ప్రభుత్వం అప్పుడే భారతదేశంలో వివిధ కులాల ఓటింగు హక్కులపై పరిశీలించ టానికి 'లార్డ్ సౌత్‌బరో ఓటు హక్కు సంఘాన్ని' నియమించిందని ,1919 జనవరి 27న ,అంబేద్కర్ తన సాక్ష్యాన్ని ఆ సంఘానికి లిఖిత పూర్వకంగా సమర్పించాడని 'అస్పృశ్యులకు ప్రత్యేక నియోజక వర్గం కావాల'ని కోరాడు. అస్పృశ్యుల కోసం రాజకీయ హక్కుల పోరాటం చేయాలనే బాబాసాహెబ్ ఆకాంక్షకు ఇది తొలి చిహ్నం. అని ,అంబేద్కర్ తన జీవితంలో ప్రతి మలుపులో వచ్చిన అవమాన ఘట్టాలను వ్యక్తి గతంగా రికార్డు చేసుకొన్నాడని. అందుకే వాటి పరి పాఠాలకు శాస్త్రీయంగా కృషి చేశాడు. అంబేద్కర్ కృషి వల్ల దళితుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని ,సామాజిక శాస్త్ర అధ్యయనంలో రెండు బలమైన అంశాలు ఆయన ముందుకు వచ్చాయి. ఒకటి కులం-అస్పృశ్యతా నివారణ. రెండు స్త్రీ విముక్తి. స్త్రీ అనగానే ఆయన భారత సమాజంలో స్త్రీకి వేయబడిన సంకెళ్ళను పరిశోధించాడని మను స్మృతి, పరాశర స్మృతి, నారద స్మృతుల్లో స్త్రీకి విధించిన సంకెళ్ళకు విస్తుపోయాడని ,స్త్రీ వ్యక్తిత్వం అంటే కేవలం లైంగిక పరంగానే పురుషుడు చూశాడు గాని, ఆమె ఒక తల్లి అని, చెల్లి అని, నాయకురాలని, శాస్త్రవేత్త అని, సైన్యాధ్యక్షురాలని, చూడలేకపోయాడని అందుకే ఆమెకు సంకెళ్ళు బిగించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఆ సంకెళ్ళను బద్దలు కొట్టారని ,పురుషుడితో సమానంగా అన్ని హక్కులూ స్త్రీకి ఇచ్చారని హిందూ కోడ్ బిల్లుతో సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు కూడా కలుగజేశాడు. అస్పృశ్యత నిర్మూలన కోసం, కుల నిర్మూలన కోసం ఎంతగా పోరాడారో స్త్రీ విముక్తి కోసం కూడా ఆయన అంతగా పోరాడారని అన్నారు.పార్లమెంటులో వున్న స్త్రీలందరూ ఆయన్ని గౌరవించేవారని,ఆయన పోరాట మార్గంలో నడిచేవారని ,అస్పృశ్యులు గాని, శూద్ర కులాలు గాని, హిందూ మతోన్మాదం వల్లే అణగదొక్కబడి వున్నారని ఆయన స్పష్టంగా భావించాడు. ఆయన మరణించిన ఆరు దశాబ్దాల తరువాత ఇప్పుడు మనం పునఃసమీక్షించుకుంటే అంబేద్కర్ లేని భారతదేశం మనం ఊహించలేం. అంబేద్కర్ ముందు భారతదేశం వేరు అంబేద్కర్ తరువాత భారతదేశం వేరు.నిజానికి ఈ రోజున ప్రతి ఒక్కరూ మహాత్మాపూలే, అంబేద్కర్‌ని అధ్యయనం చేయాల్సిన అవసరం వుంది. అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. ఆయన నిర్మించిన భారత రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య లౌకిక, సామ్యవాద భావాలు, మానవాభ్యుదయానికి బాటలు వేస్తున్నాయి. ఆయన రూపొందించిన సాంస్కృతిక విప్లవం ప్రత్యామ్నాయ జీవన విధానానికి మార్గం సుగమం చేసింది. అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి, వర్గానికి సంబంధించిన మేధావి కాదు. ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడానికి కంకణబద్ధులం కావడమే ఆయన జయంతికి ఇచ్చే ఘన నివాళి. ఇదే అని వారు అన్నారు. అందులో భాగంగా మెయిన్ ప్రధాన సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బారికేక్ ను మంత్రి పొంగులేటి, శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మట్టా, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ముప్వా విజయ్ బాబులు కేక్ క మిటాయిలుపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని కృష్ణ ,భాగం ప్రభాకర చౌదరి, యాకూబ్ అలీ,ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు,ఉస్మాన్,అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మేకతోట్టి పుల్లయ్య, యాసా శ్రీకాంత్, మాజీ గ్రామ సర్పంచ్, మోహన్ నాయక్,చెరుకూరి అనిల్, కాటేపల్లి కిరణ్,దామాల రాజు, జ్యోతి,మర్శకట్ల బాలరాజు, రామకృష్ణ, నోటి కృష్ణారెడ్డి, బైర్ల కాంతారావు, మేకల సాంబశివరావు, పసుపులేటి శ్రీనివాసరావు,తాళ్ళ వెంకటేశ్వర్లు,దారా రంగ (కాంగ్రెస్ రంగా) , పరిమి భరత్,నల్లగట్ల కిషోర్ (మిమిక్రీ) లాల్ సింగ్, ఉ శ్రీను,బ్బన బొల్లం ఉపేంద్ర, బొడ్డు తిరుపతిరావు, జి ప్రవీణ్ , లక్కినేని నరేష్ , మచ్చా వెంకటేశ్వరరావు, దేవవరపు అభిలాష్, కస్తాల నరేంద్ర, మాధవ్ ,కత్తి కృష్ణారెడ్డి ,జంగా పిచ్చిరెడ్డి ,పెద్ద బోయిన నరసింహారావు, పెద్ద బోయిన సాయి, పంతులు, అంబేద్కర్ నగర్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

## -మధిరలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**మధిర : సూర్యా (మేజర్ న్యూస్)**

స్వతంత్ర భారత దేశంలో మానవ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, రాజ్యాంగ రచన ద్వారా తనకొచ్చిన అవకాశాన్ని సాకారం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్.భారతదేశంలో మానవ హక్కుల ప్రదాత, సంస్కరణకు ఆధ్యుడిగా అంబేద్కర్ ప్రపంచ దేశాలలో కీర్తింపబడుతున్నారు. విద్య ద్వారా మాత్రమే నిమ్న జాతుల స్థితి గతులు మారుతాయని గట్టిగా నమ్మిన వ్యక్తి అంబేద్కర్ సమాజంలో అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలిమహనీయుల గురించి ప్రసంగాలు విని ఊరుకోకుండా ఆచరించినప్పుడే సార్ధకత చేకూరుతుంది.ఆదివారం ఆయన 134వ జయంతి వేడుకలను మధిర పట్టణంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలను మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర పై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగ మాట్లాడుతూబడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటు పడిన మహనీయుడు అంబేద్కర్ అని దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

రంగా హనుమంతరావు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జాకీర్ హుస్సేన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, పాటిబండ్ల సత్యంబాబు, దుంప వెంకటేశ్వర రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ముప్వ వెంకయ్య బాబు, బాలు నాయక్, మొండితోక సుధాకర్, చేకూరి నాగార్జున, ఎర్రగుంట రమేష్, మెండెం వెంకన్న, కోట డేవిడ్, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, రామారావు, మాగం ప్రసాద్, ఆదిమూలం



శ్రీనివాసరావు, మైలవరం చక్రి, యన్నం కోటేశ్వరరావు, నూర్ మొహమ్మద్, మహిళా నాయకురాలు బాహటం వనజ, ప్రదీప్, మోదుగు బాబు, బొమ్మ కంటి హరిబాబు, షేక్ గౌసుద్దీన్, మొహమ్మద్ రహీం, దూదేకుల జానీ, గట్టి గుండె రవి, గద్దల విజయ్, శ్యామారావు, సింగర్ వెంకట్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డా. రామనాథం మాట్లాడుతూ... భారతరాజ్యాంగ నిర్మాత భారత తొలి న్యాయ శాఖా మంత్రి, సంఘసంస్కర్త, అస్పృశ్యత, అంటరానితనం ,నిర్మూలనకు ఎంతో కృషి చేశారని , ప్రపంచ మేధావి అని కొనియాడారు. 100 సంవత్సరాల పూర్వమే కుల మతాలకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడనిఅన్నారుఅంబేద్కర్ ఆశయ అడుగుజాడల్లో మన మందరం నడిచిన నాడే దేశాభివృద్ధి జరిగి సమ సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు, టౌన్ టిడిపి కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, వార్డ్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ఐ టి డి పి నియోజకవర్గ అధ్యక్షులు అనుమొల సతీష్, సీనియర్ నాయకులు మొలకలపల్లి వినయ్, గద్దల ప్రకాశరావు, మేడా వెంకటేశ్వరరావు, బి రాయప్ప తదితరులు పాల్గొన్నారు. బీజేపీ మధిర పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ అధ్యర్యంలో బీజేపీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు పట్టణ ప్రధాన కార్యదర్శులు బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్ర బాబు ఉపాధ్యక్షులు మాదిరాజ్ సాయిరాం తదితరులు హాజరయ్యారు.

**సిపిఎం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి.**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు









లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో పడిందని మానవ హక్కుల ఉల్లంఘనకు గురవుతున్నాయని బిజెపి పార్టీ వివిధ తెగల మధ్య ప్రాంతాల మధ్య కులాల మధ్య వైశాల్యాన్ని పెంచి ఉన్మాదాన్ని సృష్టిస్తుందని భారతదేశ ప్రజలకు శాంతి భద్రతలు కరువయ్యాయని బిజెపి ఎంపీలు పదేపదే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని మాట్లాడుతున్నారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రధాని మోదీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రూరల్ కార్యదర్శి మందా సైదులు, పడకంటి మురళి,తెలప్రోలు రాధాకృష్ణ,మద్దాల ప్రభాకర్,వడ్రానపు మధు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలను మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ వై.నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో**

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయం నందు ఏడీఈ శ్రీమతి ఎం. అనురాధ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ నేతల్లో మహనీయునిగా వెలుగొందిన డాక్టర్ బ

అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయం, ఆయన లిఖించిన రాజ్యాంగం మనందరికీ ఆచరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో మధిర, ఎర్రుపాలెం సెక్షన్స్ అసిస్టెంట్ ఇంజనీర్స్ అనిల్ కుమార్, జి. అనూష, రెవెన్యూ కార్యాలయం జేఏఓ కే. రాజేశ్వరి, కృష్ణకుమారి ,బాబు, సబ్ డివిజన్ కార్యాలయ స్టాఫ్ సిహెచ్. శ్రీధర్, స్పాట్ బిల్లర్స్ పాల్గొన్నారు.

**మధిర తాసిల్దార్ కార్యాలయంలో**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 235వ జయంతి వేడుకలను స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

## -టి.జీ. ఓ ఆద్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

టీజీవో భవనం నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త భారత రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగ పితామహుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓస్ అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ టీ.జీ ఓస్ .మహిళా అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి ఉషశ్రీ శ్రీమతి



సుధారాణి జిల్లా ఖజానా అధికారి శ్రీ వెంటపల్లి సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు నయం పాషా వల్లోజీ శ్రీనివాసరావు డాక్టర్ హరీష్ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ రమేష్ డాక్టర్ బట్టు వెంకన్న ఎన్. వి. కృష్ణారావు జే. వి రామకృష్ణ తమ్మిశెట్టి శ్రీనివాసరావు పేరాల శ్రీనివాసరావు మోదుగు వెంకటేశ్వర్లు విక్రమ్. రజిత సాదిక్ ఆలీ శంకర్ ఏ.వి.ఎన్ రాజు అదే విధంగా టీఎన్జీవోస్ నాయకులు గుంటపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ తాళ్లూరి శ్రీకాంత్ దుర్గాప్రసాద్ పెన్షనర్స్ అసోసియేషన్ నుంచి ఏపూరి మధుసూదన్ రావు చెరుకుపల్లి సుధాకర్ రావు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ

**కల్లూరు ఏప్రిల్14(సూర్య న్యూస్)**





మండల పరిధి లోకవరం గ్రామానికి చెందిన వంగూరి రాజు టివి యూనియన్ కల్లూరు మండల ఉపాధ్యక్షులు ,(డిటిహెచ్ సర్వీసెస్, కల్లూరు) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కల్లూరు బస్టాండ్ లో 200 మంది ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు. 60 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 13వ రోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ప్రయాణికులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 200 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల టీం సత్తుపల్లి తరఫున, ప్రయాణికుల తరఫున అభినందనలు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కొరకొప్పు ప్రసాద్, ఆదూరి రాజేష్,కొత్తపల్లి వెంకటేశ్వర్లు(కెవి),ఆర్టీసీ ఆనంద్, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు తరితరులు పాల్గొన్నారు.

# హెూటళ్లు, లాడ్జీలలో పోలీసుల విస్తృత తనిఖీలు:



## -టౌన్ ఎస్ఐ సంధ్య

మధిర :సూర్య (మేజర్ న్యూస్) లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మధిర పట్టణంలో హెూటళ్ళు,లాడ్జీల్లో శనివారం రాత్రి టౌన్ ఎస్ఐ సంధ్య ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో ఎన్నికల ముందు తీసుకునే చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులు, సరైన పత్రాలు లేకుండా బసచేసే వారిని గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. హెూటళ్ళు, లాడ్జీలలో బసచేసే వ్యక్తుల గుర్తింపు కోసం ఆధార్ కార్డులు ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని హెూటల్, లాడ్జీల యాజమానులకు సూచించారు.రిసెప్షన్, వెలుపలి ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,మైనర్లకు గదులు ఇవ్వకూడదన్నారు.చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దని,అనుమానితుల వివరాలను వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు పంపిణీ

సూర్య (మేజర్ న్యూస్)



భారత రాజ్యాంగం నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం లోని త్రీ టౌన్ లో ఉన్న కన్యకపరమేశ్వరి ఆలయం వద్ద ఆదివారం బాలు చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, భిక్షాటన చేసే వారికి పండ్లు,బ్రెడ్, భోజన ప్యాకెట్ల ను ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చేరుపల్లి బాలు మాట్లాడుతూ...దేశ భవిష్యత్తునుఆలోచించి,అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం చేసే విధంగా ఉద్యోగ,ఉపాధి,రిజర్వేషన్లు,ఓటు హక్కు వంటి వాటిని రాజ్యాంగంలో హక్కు గా పొందుపరిచిన మహనీయుడు అంబేద్కర్ అని బాలు తెలిపారు.గుడి కడితే వెయ్యి మంది బిక్షగాళ్ళు తయారవుతారు.అదే బడి కడితే ఎంతో మంది మేధావులు తయారవుతారని బీఆర్ అంబేద్కర్ చెప్పిన మాటలను పాటిస్తే నిరక్షరాస్యతను నిర్మూలించవచ్చని బాలు అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక,పంది వేణు, కె.సైదులు,గట్టికొండ చుక్కయ్య,పడిశాల వీరస్వామి,కోటయ్య, సీతారాములు,కె.కాశయ్య పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:- ముదిగొండ మండలం పరిధిలో వెంకటాపురం గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , బంక సైదారావు, బంక వెంకటేశ్వర్లు, రెంటాల నాగరాజు, మల్లికార్జున్, బంక భద్ర, కటారి హుస్సేన్, కటారి సతీష్, తోట మల్ల గోపీనాథ్, ఉదయ్, దర్శ శ్రీకాంత్, బంక రాము, శ్రీహరి, సురపల్లి వెంకటేష్, తోటమల్ల రవి, వెంకట్రావు ప్రసాద్, వాసు, బంక నాగరాజు,మరియు పిల్లలు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్ర ఉన్నంతకాలం అంబేద్కర్ ఉంటారు..

**-ఆయన ఆశయాలను ముందుకు తీసికెళ్లాలి**

**-అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన**

**- పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు**







సూర్య (మేజర్ న్యూస్)

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసికెళ్లాలని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నామ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన సాగించి, దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంతేకాకుండా సచివాలయానికి కూడా ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. నూతన పార్లమెంట్ కు ఆయన పేరు పెట్టాలని పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని డిమాండ్ చేసిన సంగతిని గుర్తు చేశారు.సమానత్వం కోసం, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన రూపొందించిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణా రాష్ట్రం వచ్చిందన్నారు .ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళదామని పేర్కొన్నారు.భారత్ చరిత్ర ఉన్ననాళ్లు అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారని నామ అన్నారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ అంబేద్కర్ బాటలో కేసీఆర్ నడిచారని అన్నారు.ఆయన స్ఫూర్తితో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు ,మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, పగడాల నాగరాజు, దిండిగాల రాజేందర్, బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు, ఉప్పల వెంకట రమణ, చిత్తారు సింహాద్రి యాదవ్, శీలంశెట్టి వీరభద్రం,ముస్లిం మైనారిటీ నాయకులు తాజుద్దీన్, పార్టీ నాయకులు చెరుకుమల్లి రవి,వాకదాని కోటేశ్వరరావు, బెల్లం వేణు,మేకల సుగుణారావు, పలువురు కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# చర్చిలు వద్ద ఎంపీ నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం

**-ప్రేమ పూర్వకంగా ఆహ్వానించిన క్రైస్తవులు, ఫాదర్లు**

**-నామ పేరున ప్రత్యేక ప్రార్ధనలు, -నామ కు బిషప్ ఆశీర్వాదం**

















ఖమ్మం సూర్య ప్రతినిధి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరంలోని పలు చర్చిలను సందర్శించి, క్రైస్తవులతో మమేకమై ప్రార్ధనల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవులు, చర్చి ఫాదర్లు, నిర్వాహకులు ప్రేమ పూర్వకంగా నామను ఆహ్వానించారు. ఈ సందర్భంగా చర్చి కాంపౌండ్ , ఎన్ఎస్పీ , కరుణగిరి, బైపాస్ రోడ్డులోని చర్చిల్లో జరిగిన ప్రార్ధనల్లో నామ పాల్గొని, క్రైస్తవ సోదరసోదరీమణులను విడివిడిగా కలిసి, ఎన్నికల్లో తనకు ఓటు వేసి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఫాదర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి, నామ ని దేవుని నామమున ఆశీర్వ దించారు. మరింత అభివృద్ధికి, ప్రజా సేవ కోసం, సంక్షేమం కోసం నామ నాగేశ్వరరావు పై దైవ కృప ఉంటుందని, దైవం ఆశీర్వాదం తో మంచి మెజార్టీతో గెలవాలని ఆకాంక్షిస్తూ ఫాదర్లు దీవించా రు. చర్చి కాంపౌండ్ లోని సీఎస్ఐ చర్చి, ఎన్ ఎస్ పీ లోని హెూలీ ట్రినిటీ చర్చి, కరుణగిరి ఆర్సీఎం చర్చి, నాయుడు పేట బైపాస్ రోడ్డులోని కల్వరీ టెంపుల్, రాపర్తి నగర్ లో హెూసన్నా టెంపుల్ చర్చిలను నామ సందర్శించారు. కరుణగిరి లో నూతన బిషప్ ఎస్. ప్రకాష్ ను పూల గుచ్ఛం తో అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు నామ . ఈ సందర్భంగా బిషప్ గారు ప్రత్యేక ప్రార్ధన చేసి, నామ ను ఆశీర్వదించారు. అన్ని చర్చిల్లోనూ ప్రత్యేక ప్రార్ధనలు ద్వారా నామను దైవం పేరున ఆశీర్వదించారు. కల్వర్ టెంపుల్ లో చర్చి ఇంచార్జ్ శ్రీనివాస్ బైబిల్ అందజేసి, నామ ను సత్కరించారు. కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ , తాళ్లూరి జీవన్, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహం లో అంబేద్కర్ జయంతి వేడుకలు



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): భారత రాజ్యాంగ రూపశిల్పి, "భారత రత్న" డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా,. ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) ఖమ్మం లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలి, వారు ఏ విధంగా అయితే కష్టాలను ఎదుర్కొని చదివి మహా మేధావి అయ్యారో, అదే పోరాటపటిమను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని, గొప్ప చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని, చదువు మాత్రమే మన జీవితాలను మార్చగలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది మాన్సింగ్, వెంకన్న, నరేష్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీర్‌కి గౌరవ వేతనం అందజేత



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): విద్యా వాలంటీర్ గా మూడు నెలలపాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన విద్యా వాలంటీర్ బానోతు త్రివేణీ కి ఆదివారం కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ రెండు నెలల గౌరవ వేతనం అందజేశారు. ఈ వేతనాన్ని శ్రీ రక్షా హాస్పిటల్ యాజమాన్యం , ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, బీపీ నాయక్ లు సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులకు మూడు నెలలపాటు పాఠ్యాంశాలు బోధించిన బానోతు త్రివేణికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దల కోరిక మేరకు విద్యా వాలంటీర్ గా సేవలందించిన ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు తేల్లూరి రమేష్, ముత్తుస్వామి, అంతోటి రవి ప్రసాద్, ఉప్పర శ్రీను ,చల్లగొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్‌కు ఘన నివాళులు





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ బడుగల బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి అన్నారు. మండలం లోని బైరవునిపల్లి లో అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలం లోని నేలకొండపల్లి, నాచేపల్లి,బోదులబండ, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు తో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో జయంతి ని ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి పోలీస్స్టేషన్ లో ఏఎస్సై కె. కోడేత్రాచు అంబేద్కర్ చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఖాసిం,ముదుసు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడు

### - రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన భాధ్యత అందరి పై వుంది
### - జాతీయ బి.సి.సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండి ప్రోలు రామమూర్తి



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు .జెడ్పి సెంటర్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ,సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాలకు బహుజనులకు హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ,పేద వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించి అణగారిన వర్గాలకు బహుజన అందరికి ఓటు అనే ఆయుధాన్ని కల్పించిన మహనీయుడు ఓటు ఒక ఆయుధంగా ఉపయోగించుకొని మన వర్గాలకు ఎవరైతే న్యాయం చేస్తారో వారికే ఓటు వేసుకునే విధంగా మనకు హక్కు కల్పించారని తెలిపారు. ఖమ్మం జిల్లా లో బీసీలకు ఏ పార్టీలు చూసినా ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా అవకాశాలు ఇవ్వడం లేదని ఎస్సీ ఎస్టీ మాదిరిగా బీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినప్పుడే బీసీలు రాజకీయంగా ఆర్థిక అభివృద్ధి చెందుతారని, ఖమ్మం జిల్లాలో ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని కోరారు. ఉమ్మడి జిల్లాలో ఒక బీసీ ఎమ్మెల్యే కూడా లేరని కనీసం ఎంపీ స్థానం అయినా బీసీలకు ఇచ్చి బీసీల అభివృద్ధికి రాజ్యాధికారానికి బాటలు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బీసీల రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ ఖమ్మం నగర కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వాకర్లను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన నామ నాగేశ్వరరావు

### -ఎన్నికల్లో సహకరించండి:-నామ నాగేశ్వరరావు











ఖమ్మం సూర్య ప్రతినిధి

బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఖమ్మం వెలుగుమట్ల తెలంగాణ పార్క్ ను సందర్శించి, వాకర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అమరనేని రామకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు సహకరించి మంచి మెజార్టీతో గెలిపించాలని అందరినీ కోరారు .ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, చిరుమామిళ్ల నాగేశ్వరావు, యలమద్ది రామకృష్ణ, చుంచు గోపి , కుప్పెర్ల వాసు ,డాక్టర్ కన్నెగంటి శివరామకృష్ణ, డాక్టర్ అజయ్ కుమార్ ,చార్టెడ్ అకౌంటెంట్ ప్రసాద్ , డాక్టర్ కుతుంబాక శ్రీరామ్ , తాళ్లూరి జీవన్, చిత్తారు సింహాద్రి యాదవ్, సరిపుడి సతీష్, గట్ల శ్రీను , ఐనాల సుధాకర్, వైకుంఠం శీను , ఓట్ల మురళి ,హవేలి రాము , మేడ నాగేశ్వర రావు, అశోక్ ,నంబూరి ప్రసాద్ ,వాకర్స్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. వాకర్ అసోసియే షన్ ప్రతినిధులు తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీ సెంటర్ నందు బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బి. సి జే ఏ సి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.సి. జే ఏ సి జిల్లా చైర్మన్ దుంపటి సందీప్ అధ్యక్షతన జరిగిన కార్య్రమంలో రాష్ట్ర చైర్మన్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్ననాడే చదువు కోసం అనేక కష్టాలు పడి ఆ రోజుల్లో పీడిత వర్గాల ప్రజల కోసం నేను ఏదైనా చేయాలనే స్వభావంతో విత్తనం నాటారన్నారు. పీడిత వర్గాల ప్రజల కోసం ఆ రోజుల్లో ఆయన తీసుకున్న నిర్ణయం అంటరానితనం తాగునీరు కోసం మహత్ చెరువు నీరు ముట్టనివ్వలేదని,విద్య కోసం చదువు కొనసాగించిన ధీరుడు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ అందరికోసం ఆయన రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగిందన్నారు. కుటుంబం ఆలోచన కూడా లేకుండా భార్య రమాబాయి ప్రోత్సాహంతో పిల్లలు చనిపోయిన వెనకాడకుండా చేయూతనిచ్చారన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా చదువు విద్య వైద్యం స్వేచ్ఛ సమానత్వం అందరిని రాజుల్ని చేసిన మహనీయుల ఆశయాలను మనందరం కలిసికట్టుగా ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ ఎం.డి.షారుఖ్ అర్పత్,కరాటే వేణు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలో మొండికుంటలోని తెలంగాణ జన సమితి పార్టీ ఆఫీసులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో మోవ్ జన్మించారని భారతదేశం మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని భారత రాజ్యాంగ కమిటీ చైర్మన్గా వ్యవహరించి వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాలకు దళితులకు కోసం వారికి రిజర్వేషన్లు ఏర్పాటు చేశారని రాజ్యాంగం ద్వారా అందరికీ సమానమైన ఓటు అనే ఆయుధం స్వేచ్ఛ వాతావరణంలో సీక్రెట్ గా ఎవరికి నచ్చిన వారికి ఓటు వేసుకునే అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి అని అంబేద్కర్ ఒక దళితులకి నాయకుడు కాదని అందరికీ ఆదర్శ నాయకుడని కొనియాడారు. దళితులు మహిళలపై వివక్షత వ్యతిరేకంగా పోరాటం చేశారని అందరికీ సమాన హక్కులు కల్పించాలని అందరికీ విద్యా వైద్యం సౌకర్యం అందాలని పరితపించిన వ్యక్తి అని తెలిపారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొని ఉన్నత చదువులు చదువుకొని భారత రాజ్యాంగ కమిటీ చైర్మన్గా వ్యవహరించిన మహోన్నత వ్యక్తి అని ఆయన తెలియజేశారు. ఈనాటికి ఎంతోమంది రిజర్వేషన్ ఫలాలను అందిపుచ్చుకొని గొప్ప వ్యక్తులుగా తయారయ్యారని పేదలని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని గొప్ప ఆశయంతో పనిచేసిన మహోన్నత వ్యక్తి అని ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి మూల కారణం డా. బిఆర్ అంబేద్కర్ చలవే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల పార్టీ అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి, పిప్పాల శ్రీనివాస్, మర్రి మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొల్లు వంశీ, మేడే పెల్లి రాజయ్య, పదిరావూరి శ్రీనివాసచారి, శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-మండల కేంద్రం అశ్వారావుపేటలో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద, అంబేద్కర్ నగర్, పేటమాలపల్లి వద్ద గల అంబేద్కర్ విగ్రహంల వద్ద పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు ఈ కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ నేడు మనము అనుభవించే ఫలాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోనివని మనం ఈరోజు స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామంటే ఆయన కల్పించిన వాక్ స్వాతంత్రమేనని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహం వద్ద 133 వ జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోష కరమని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కులు వినియోగించుకొని పేదవారు సమాజంలో గౌరవ ప్రధంగా బ్రతకగలుగుతున్నారుని, అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని అన్నారు అంటరానితనం, కుల, నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని భారత దేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన పని చేశారని ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త, అయిన అంబేద్కర్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవ వేడుక



**-అట్టహాసంగా నిర్వహించిన 'జై భీమ్' వారసులు**
**-పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, పోదెం**

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను అశ్వాపురం, మల్లెలమడుగు లో 'జై భీమ్' వారసులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ,జిల్లా అధ్యక్షులు పొదేం వీరయ్య , మండల అధ్యక్షులు 'ఓరుగంటి',ఎంపీపీ 'ముత్తినేని సుజాత పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబెద్కర్ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశానికి అంబేద్కర్ సూచించిన మార్గదర్శనమే నేడు మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలని, ఆయన స్మృతులను ఆయన అనుసరించిన మార్గాలను, లక్ష్యాలను, ఆశయసాధానాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ జయంతి కమిటీ నిర్వాహక సభ్యులు దేపంగి వెంకట రమణ ,మచ్చా నరసింహారావు, బచ్చలకూర వెంకటరమణ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీటీ సంఘాల ప్రతిజినిధులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదర్శ ప్రాయూ డని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాలరాజు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు మాల మహానాడు దళిత మహానాడు దళిత ప్రజా సంఘల ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం కూనవరం రోడ్డులో గల సరోజిని అనాథ వృద్ధుల వికలాంగుల ఆశ్రమంలో సుమారు 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దళిత ప్రజా సంఘం అధ్యక్షులు అల్లాడి జయరాజు, దళిత మహానాడుజిల్లా అధ్యక్షులు పుట్టి రవి, స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు, సిపిఎం పార్టీ పార్టీ బాలనర్సారెడ్డి పల్లంటి రాజేశ్వరరావు, కృష్ణార్జునరావు, పూజారి కొండ, దేగల వంశీ ,ఎంపీటీసీ జడ్పిటిసి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అన్ని వర్గాల ఆరాధ్య దైవం

**- తెలంగాణ ఉద్యమ నాయకులు సిరివేరి సత్యనారాయణ.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవం అని తెలంగాణ ఉద్యమ నాయకులు ఇల్లందు మునిసిపల్ మాజీ కౌన్సిలర్ సిలువేరి సత్యనారాయణ అన్నారు. ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని జెకె బస్ స్టాప్, బస్టాండ్ ప్రాంగణంలో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకొంటూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన పది



సంవత్సరాలు దళితుల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకువచ్చి దళితుల సాధికారతకు పాటుపడిందని, దళిత బంధుతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. భారతదేశంలో అత్యంత ఎత్తైన 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో ఆనాడే గొప్ప గా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.వారి కీర్తికి గుర్తింపుగా హైదరాబాద్ లో 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి టిఆర్ఎస్ పార్టీ గౌరవించిందన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. వారి చూపిన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలు పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల శ్యామ్,ఆధురి రవి, ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కొంటూ రవికాంత్, భాగ్యలక్ష్మి,ఆంజనేయులు, ఉమా శంకర్, అలీఫ్ ఖాన్, శ్రీహరి, గుండె పాక కిరణ్, పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కాలవ లక్ష్మయ్య మృతి

**-నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎస్ కే. సాబీర్ పాషా**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని నెహ్రూ నగర్ లో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పరిరక్షణ సమితి అధ్యక్షులు కాలవ ప్రకాష్ తండ్రి కాలవ లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి వార్త తెలుసుకొని సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎస్ కే. సాబీర్ పాషా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథ లక్ష్మయ్య భౌతికాయంపై పూల మాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి సంతాపం తెలిపారు. వారితోపాటు నివాళు లర్పించిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, దుగ్గిరాల సుధాకర్, నరహరి నాగేశ్వరరావు, మడుపు ఉపేంద్ర చారి, ఎస్కే లాల్ పాషా, లింగేశ్వర్, కుర్రు రమేష్, వైయస్ గిరి, గుండాల సృజన్, గుగులోత్ చందులల్, రామకృష్ణ, తదితరులు నివాళు లర్పించారు.

## హెచ్-142 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ -142 ఆధ్వర్యంలో ఆదివారం కేటీపీఎస్ ఏ కాలనీలోని యూనియన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు పాల్గొని ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న క్రమంలో చట్టసభలలో మరియు విద్యా, ఉద్యోగ నియామకాలలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లను నేటికీ క్రమం తప్పకుండా అమలు జరుగుతున్నాయని రామారావు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసచారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, పబ్బు శ్రీహరి, ఎం శివరాం, ప్రకాష్, తొళ్ళెం కోటేశ్వరరావు, రమేష్, లక్ పతి, బాబురావు, ఉపేందర్,జవహర్ లాల్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో చలివేంద్రం ప్రారంభం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో తిండిపోలు రామయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రంను విద్యుత్ శాఖ కార్మికుల సిబ్బంది చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిండిపూలు రామయ్య సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు బుజ్జి కన్నయ్య మాట్లాడారు. స్వతంత్ర సమరయోధులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు అయిన పిండిపూలు రామయ్య పేరుమీద గత 25 సంవత్సరాల నుండి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొమ్మనపల్లి గ్రామంలో చలివేంద్రంను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం తిండిపోలు రామయ్య మనవడు పెండిపోలు నిత్యం రామ్ విద్యుత్ ప్రైవేట్ కార్మికుడికి నూతన వస్త్రాలను తన తాత పేరు మీద అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది దేవ్ సింగ్, లక్ష్మీనారాయణ, చరణ్, వసీం పాషా, యాకూబ్ పాషా, గ్రామ పెద్దలు మధు, భవ్ సింగ్, బాలాజీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల క్రీడాకారుల సెలక్షన్స్ ప్రారంభం.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం అథ్లెటిక్స్ అసోసియేషన్స్ ప్రధాన కార్యదర్శి కే. మహీధర్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం శ్రీనివాస్ కాలనీలో ని జిల్లా అథారిటీ స్పోర్ట్స్ గ్రౌండ్ లో జిల్లా మిడిల్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ బాల బాలికల కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. జిల్లా యువజన క్రీడా అధికారి పరంధామ రెడ్డి జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సామాజిక సేవా కార్యకర్త నాయకులు అరేం ప్రశాంత్,క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య విద్యార్థినులను ప్రతి ఒక్కరు కూడా కృషి పట్టుదలతో తమ లక్షణాలు సాధించాలని తెలిపారు. సమయస్ఫూర్తి క్రీడల్లో చాలా అవసరమని జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయి దేశ స్థాయి నేషనల్ గోల్డ్ మెడల్ సాధించాలని గొప్ప పేరు తీసుకురావాలని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ సపోర్ట్ చేస్తూ ఎంతోమంది విద్యార్థినులను అథ్లెటిక్స్‌లో ప్రోత్సహిస్తూ శిక్షణ నైపుణ్యాలు కలిగిన వారిని నేషనల్ స్థాయికి పంపించడానికి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్స్ ప్రధాన కార్యదర్శి కే. మహేంద్ర కృషి పట్టుదల గొప్పదని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీనియర్ క్రీడాకారులు అన్న వెంకటేష్ , డాక్టర్ యుగంధర్ రెడ్డి , అథ్లెటిక్స్ కోచ్ల్ పి .నాగేంద్ర, గిరిప్రసాద్ , ప్రసాద్, క్రీడాకారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు

**-అంబేద్కర్ ను ఒక్కరోజు కాదు ప్రతిరోజు తలుచుకోవాలి**

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- అంబేద్కర్ కేవలం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికే కాకుండా భారతదేశంలోని ప్రతి ఒక్క వర్గానికి సమన్యాయం చేసుకుంటూ రాజ్యాంగ రూపకల్పన చేశారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేథావి అంబేద్కర్ భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం,ప్రజాస్వామ్యం,సామాజిక న్యాయంతో ఆర్థిక అసమానతలు లేని భారతదేశం కోసం పరితపించిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ ను ఒక్కరోజే కాకుండా ప్రతీ రోజు తలుచుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలు పరచడమే బీఎస్పీ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు,కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,తాటిపాముల కరికృష్ణ,సందేలా సందీప్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులార్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల హక్కుల కోసం ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థిక వేత్త,రాజకీయావేత్త భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ యొల్లలు దాటేలా చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. అంటరానితనం, కులావివక్ష, కులానిర్మాణ కోసం అహర్నిశలు శ్రమించిన సమరయోధుడన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు,పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టీ పి సి సి సభ్యులు చందా సంతోష్, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, వైస్ ఎంపీపీ కరివెధ వెంకటేశ్వరావు, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరావు , మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, ఎన్‌సిడబ్ల్యుసి జిల్లా మహిళా అధ్యక్షురాలు బోగినేని వరలక్ష్మి, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

**-న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో కుల విష బీజాలు నాటుతూ మతోన్మాద చర్యలతో పాలన అందిస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద రాజ్యాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అన్నారు.ఇప్పటికే రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాసిందని విమర్శించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కుల నిర్మూలనకై కృషి చేశారని,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు.ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, నాయకులు బొగ్గారపు సంగయ్య,ఎట్టి నరసింహారావు, యనగంటి చిరంజీవి, యనగంటి లాజర్, బొమ్మెర్ల వీరన్న, పూణెంసత్యం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**- పాల్గొన కె.వి.పి.యస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ ఎల్చిరెడ్డిపల్లి లో గ్రామం లో ఆదివారం నిర్వహించారు . భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సత్రపల్లి సాంబశివ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కే.వీ.పీ యస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, దాని మౌలిక స్వరూపాన్ని మార్చాలని తీవ్ర ప్రయత్నం జరుగు తుందన్నారు. ఈ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యానికి, పౌర హక్కులకు భంగం కలిగించే విధానాలను పాలకులు అనుసరిస్తున్నాయని అన్నారు. ఒకపక్క అంబేద్కర్ ను పొగుడుతూనే లక్ష్యాలకు, ఆశయాలకు తూట్లు పొడుస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యం అంటేనే అంబేద్కర్ అని అటువంటి ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇవ్వాలని ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికే రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ అనేక ప్రజావ్యతిరేక, ప్రమాదకర నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకున్నాయని అన్నారు.ఏ సమాజమైనా ముందుకు పోవాలి అంటే పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధి కీలకమని అన్నారు.కానీ ఈ కాలంలో ఒక పరిశ్రమమైన నెలకొల్పిందా అని ప్రశ్నించారు. మరి పరిశ్రమలు స్థాపించకుండా, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా, ఉన్న పరిశ్రమలను బాగు చేయకుండా చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు ఎక్కడ నుండి వస్తాయని ప్రశ్నించారు? ఉపాధి అవకాశాలు లేక యువత చెడు మార్గాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయక అభివృద్ధి అనేది పాలకుల ఎజెండాలోనే లేదని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగానే నట్టేట ముంచిందని విమర్శించారు. గిట్టుబాటు ధరలు అమలు చేయకుండా, నిర్బంధాల ప్రయోగించిందని అన్నారు. సాగునీటి వనరులు వినియోగంలోకి తీసుకురాకుండా, కొత్త ప్రాజెక్టులు కట్టకుండా, ఉన్న సాగునీటి వనరులను వినియోగించకుండా వ్యవసాయం ఎలా అభివృద్ధి అవుతుందని అన్నారు. రైతుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వ్యవసాయ కూలీలు ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. ఇటువంటి ప్రమాదకర నిర్ణయాలను ప్రశ్నిస్తున్న ప్రజలపై లి" ఉపా"లి లాంటి ప్రమాదకర చట్టాలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. భారతదేశానికి స్వాతంత్రం రాకపూర్వమే సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్లు గా తీసుకువచ్చి కార్మిక హక్కులను కాల రాసే నిర్ణయాలు బీజేపీ తీసుకున్నదని అన్నారు.ఈ కార్మిక కోడ్ల వలన పోరాడే శక్తి, ఉద్యమించే అవకాశం లేకుండా చేసిందని అన్నారు. ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్న కవులు, కళాకారులపై ప్రమాదకర చట్టాలను మోపి నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని విమర్శించారు.ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 400 పార్లమెంటు సీట్లు బిజెపికి గెలిపించాలని కోరుతున్నారు అని అన్నారు. అంటే అర్థం ఏమిటి? అంటే భారత రాజ్యాంగాన్ని మార్చాలన్నా? మరి ఇతర ప్రమాదకర, ప్రజావ్యతిరేక చట్టాలు తీసుకురావాలన్నా పార్లమెంటులో 2/3 మెజారిటీ అవసరం ఉందని, అందుకు అనుగుణంగా 543 పార్లమెంటు స్థానాలలో 400 పార్లమెంటు స్థానాలు బిజెపి ఇవ్వాలని కోరుతున్నారని విమర్శించారు. ఈ విషయాలను ప్రజలందరూ చైతన్యవంతంగా అర్థం చేసుకోవాలని కోరారు. చైతన్యవంతంగా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. తన మనవాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువచ్చి, తిరోగమన విలువల వైపు భారత సమాజాన్ని నడిపించాలని బిజెపి కలలకు అంటుందని అన్నారు . ఇది పౌర సమాజం అర్థం చేసుకోవాలని మన భారతదేశం లౌకిక దేశం అని, ప్రజాస్వామ్య దేశం అని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి,పోలిశెట్టి సత్తిబాబు,నిమ్మల వెంకన్న, బొమ్మర్ల శీను, పూజారి వెంకన్న, బోయిల వెంకటేశ్వర్లు, కామిశెట్టి రామారావు,మాల మహానాడుదాసరి రవి,అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు అధ్యక్షులు కొప్పుల సాగర్, ఉపాధ్యక్షులు సత్రపల్లి సాంబశివరావు,కోశాధికారి పంతం నాగరాజు, కార్యదర్శి ఈసంపల్లి శివ, సహాయక కార్యదర్శి కొప్పుల కళ్యాణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సత్రపల్లి సారయ్య, సహాయక కార్యదర్శి ఈసంపల్లి అశోక్,కాళ్ల చంటి, వల్లేపోగు వెంకటేశ్వర్లు,కార్యవర్గ సభ్యులు, ఈసంపల్లి సతీష్,కొప్పుల సంపత్, మడిపల్లి మణికంఠ, సందీపు, సత్ర పల్లి గణేష్,కాళ్ల నరేందర్, కాళ్ల నాగరాజు, కొప్పుల పీటర్ పాల్, కొప్పుల సతీష్,కాళ్ల, కాల నరసింహారావు,సతీష్, డాక్టర్ వల్లెపోగు నాగేశ్వరరావు,గ్రామ పెద్దలు, కొప్పుల వీరస్వామి, కొప్పుల శీను, సంపల్లి శ్రీను, ఇసంపల్లి తిరుపతి,కాళ్ల లక్ష్మణ్, సత్ర పల్లి శ్రీను, కొప్పుల వెంకటేశ్వర్లు, కొడారి నాగేశ్వరరావు,సత్ర పల్లి పెద్ద పుల్లయ్య, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## సుజిత్ కోరి ఆధ్వర్యంలో ఘనంగా చైత్ర మాసపు నవరాత్రి పూజలు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సుజిత్ కోరి, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి ఆధ్వర్యంలో 14వ నెంబర్ బస్తీలో ఆదివారం చైత్ర మాసపు నవరాత్రుల పూజలు ఘనంగా జరిగాయి. యూపీలో సంవత్సరానికి రెండుసార్లు ఘనంగా నిర్వహించే ఈ పూజలను మాజీ కౌన్సిలర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరిఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కిరణ్ కోరి బృందం, ఇల్లందు చందా కోరి బృందం, కొత్తగూడెం శ్యామల కోరి బృందం, మణుగూరు, పాల్వంచ సుమిత్ర పాసి బృందం వారి ఆధ్వర్యంలో నవరాత్రుల పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చందా కోరి, సుశీల కోరి,పానుకోరి, మాధవి పాసి, స్వరూప కోరి చంద్రపూర్ నివాసులు నందిని పాసి కళావతి పాసి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ లకు గ్రూప్ 1లో ఉచిత శిక్షణ - యాకూబ్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )-గ్రూప్ -1, రాస్తున్న మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ వారు ఈ నెల 15 నుంచి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ హైదరాబాద్ లోని చార్మినార్ వద్ద గల ఉర్దూ మస్కాన్ హాల్ నందు ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో పాల్గొనే వారందరికీ ఉచిత మెటీరియల్ కూడా అందిస్తారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 040-23236112, 8520860785 కు సంప్రదించాలని కోరారు.

# అంబేద్కర్ ఆదర్శనీయుడు

**-సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్. జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి**





భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)- రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని జిల్లా కార్యదర్శి పి జె రమేష్ అన్నారుల భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో ఘనంగా నిలబెట్టడం లో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుదని,ఆ రాజ్యాంగాన్ని దేశం ముందుకు తేవడం లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశేష కృషి చేశారని కేంద్రంలో అధకారంలో ఉన్న బిజెపి పార్టి వల్ల దేశానికే పెద్ద ప్రమాదం వచ్చి ఉందని అన్నారు.భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయతీ కార్మికుల పని ప్రాంతం లో సామాజిక ఉద్యమ వారోత్సవాల నేపథ్యంలో సిఐటియు పట్టణ కమిటీ ఆద్వర్యం లో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ కార్యదర్శి కాపుల రవి అధ్యక్షతన జరిగిన సభ లో ఎ. జె.రమేష్ మాట్లాడుతూ, చిన్న నాటి ను డే అంబేద్కర్ కుల వివక్షతను,అనేక అవమానాలను ఎదోర్కొన్నారని,ఈ సమస్యలు కి చదువే పరిష్కారమని భావ్వించి,స్వరాష్ట్రం లో,ఇతర దేశాలలో కూడా ఉన్నత విద్య ని అభ్యసించారని అన్నారు.ఈ సందర్భం లో భారత దేశం లో రాజకీయ,ఆర్థిక,సామాజిక సమస్యలను,అంటరాని తనాన్ని,కుల వివక్షతను అధ్యయనం చేశారని అన్నారు.ఈ మొత్తం సమస్యలు హిందూ మతం లోనే ఉన్నాయని,మనువాద శాస్త్రం దీనికి మూలమని గుర్తించారని అన్నారు. అటువంటి మనువాద శాస్త్రాన్ని వేల మంది ప్రజల,అణగారిన ప్రజల సమక్షంలో లో తగలబెట్టి తమ నిరసన ను తెలియజేసారన్నారు. మానవులంతా సమానమని,ఆ సమానత్వ భావనను మనువాద శాస్త్రం దూరం చేస్తున్నదని అన్నారు.కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్న మనువాదం పై తన జీవిత కాలమంతా గొప్ప పోరాటం చేశారని కొనియాడారు.భారత రాజ్యాంగాన్ని మొత్తం ప్రజల ఐక్యతకు అద్దం పట్టే విధంగా తయారు చేయడమే కాక, అనేక సమస్యలకు పరిష్కారాలు సూచించిందని అన్నారు. మహిళలకు ఆస్తి హక్కు ఇవ్వాలని,ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ రంగమే ప్రాణమని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కి నిర్వహణ బాధ్యత ఇవ్వద్దని అంబేద్కర్ ఆనాడే చెప్పారన్నారు.రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న లౌకికతత్వం,ఫెడర లిజం,ప్రజాస్వామ్యానికి కేంద్ర బిజెపి నుండి పెద్ద ప్రమాదం వచ్చి పడిందన్నారు.పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న తరుణం లో పొరపాటున బిజెపి గెలిస్తే దేశాన్ని హిందుత్వ దే శం గా మారుస్తామని,జమిలి ఎన్నికలు పెడతారని,రాష్ట్రాల హక్కులను కాలరాసే నిర్ణయాలు ఉంటాయని,ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటినీ ప్రయివేట్ చేస్తారని అన్నారు.ఇప్పటికే బిజెపిపాలిత రాష్ట్రాలలో,దేశం లో దళితులపై,గిరిజనులపై, ఇతర అణగారిన ప్రజల పై హత్యలు,అత్యాచారాలు దాడులు రోజు రోజుకి పెరుగుతున్నాయని, భవిష్యత్ లో ఆర్ ఎస్ ఎస్ ,బీజేపీ బి ఆర్ ఎస్ ,బి ఏ పి నాయకులకు ఇటువంటి దాడులకు లైసెన్స్ ఇచ్చినట్లు మాట్లాడుతున్నారన్నాడు. రాబోయే సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించాలని పిలునిచ్చారు. కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు ఆర్థికంగా సహకరించి,అండగా నిలబడాలని తెలిపారు.స్టే ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు యం.బీ నర్సారెడ్డి మాట్లాడుతూ మధ్య యుగాల నాటి చీకటి రోజులు తిరిగ బిజెపి దొంగ మాటలు నమ్మద్దు అని అన్నారు.స్వాతంత్ర్యానికి పూర్వమే కార్మిక పోరాటాలు చేసి కార్మిక చట్టాలు సాధించుకున్నామని,ఈ చట్టాలు అరకొరగా కార్మికుల రక్షణ కి ఉపయోగపదుతుంటే, వీటిని నాలుగు లేబర్. కోడ్ లుగా మార్చి,కార్మిక హక్కులను పాతరేయాలనిచూస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఒడించడమే ధ్యేయంగా పని చేసి,రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్మికులు స్వచ్చందంగా భవిష్యత్ సామాజిక ఉద్యమాలకు కావ్వాల్సిన ఆర్థిక సహకారాన్ని అందించారు. ముందు గాడాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి క నివాళీలు అర్పించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు,మేస్త్రీలు గుంజా చెన్న కేశవులు,శ్రీనివాసు, రాయల సాయి, జక్కుల కృష్ణార్జున రావు, కాపుల ప్రేమ్, షరీఫ్, జె.స్పందన,వరద రాజులు, గుమ్మడి పెద బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పోరాట ఉత్తేజం జార్జిరెడ్డి



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)– ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థి, అణు భౌతిక శాస్త్రంలో బంగారు పతకం సాధించిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాత జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఇల్లందు పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్యు ) ఆధ్వర్యంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోశాధికారి జె,గణేష్ మాట్లాడుతూ 1974 ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఎన్నికల ప్రచారంలో ఉన్న జార్జిరెడ్డిని మతోన్మాద శక్తులు దొంగ చాటున దాడి చేసి అతి క్రూరంగా హత్య చేశారని జార్జిరెడ్డి పోరాడే శక్తులకు నిత్య పోరాట ఉత్తేజమని,మతోన్మాదుల చేతుల్లో హత్యకు గురైనప్పటికీ నేటికీ తన స్ఫూర్తి కొనసాగుతూనే ఉందన్నారు. నాడు జార్జిని హత్య చేసిన మతోన్మాద శక్తులే నేడు దేశంలో అధికారంలో ఉంటూ పార్లమెంటరీ నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ విద్యను కాషాయకరణ చేస్తున్నారని నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేయాలని చూస్తుందన్నారు. దేశంలో సి ఎఏ ఎన్ ఆర్ సి పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని దేశ అభివృద్ధిని మూఢత్వం లోకి నెడుతూ దేశాన్ని తిరోగమనంలోకి తీసుకెళు న్నారని ఫాసిజం రోజు రోజుకు పెరిగిపోతున్న ఈ తరుణంలో జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తి మనం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేశంలో ముంచుకొస్తున్న ఫాసిజంని, విద్యా కాషాయకరణను ప్రతిఘటించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, రాజు, వినయ్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జార్జిరెడ్డి స్ఫూర్తితో మతోన్మాదాన్ని ప్రతిఘటిద్దాం

**– పి డి ఎస్ యూ**

జార్జిరెడ్డి స్ఫూర్తితో మతోన్మాదాన్ని ప్రతిఘటిద్దామని జిల్లా అధ్యక్షుడు ఏ సాంబ అన్నారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యూ) ఆధ్వర్యంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాత జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సాంబ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థిగా అణు భౌతిక శాస్త్రంలో బంగారు పతకం సాధించిన గొప్ప మేధావి జార్జిరెడ్డి అని తెలిపారు. తెలుగు నేలపై జరిగిన వివిధ రైతాంగాల, ప్రజల పోరాటాల స్ఫూర్తి, చేగువేరా ఉత్తేజంతో అసమానతలు లేని సమాజాన్ని కాంక్షిస్తూ జ్ఞానానికి మూలమైన చదువులో మార్పు రావాలని కోరుతూ నాడు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న అరాచకాలకు పెత్తందారి పోకడలకు వ్యతిరేకంగా పిడిఎస్ అనే సంస్థను స్థాపించి ప్రగతిశీల ఉద్యమాలకు అధ్యం పోసాడన్నారు. ఈ క్రమంలోనే మతోన్మాద గుండాలు జార్జి ఎదుగుదలను ఓర్చుకోలేక 1974 ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఎన్నికల ప్రచారంలో ఉన్న కా..జార్జిరెడ్డిని అత్యంత క్రూరంగా హత్య చేశారన్నారు. జార్జిరెడ్డిని భౌతికంగా వారు హతమార్చారే తప్ప నేటికీ జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తి విద్యార్థులను వెన్నంటే ఉందనిన్నారు. దేశంలో అధికారంలో ఉన్నారు అని పార్లమెంటరీ నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలాన్ని పెంచుతూ నూతన విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేయాలని చూస్తున్నారని శాస్త్రీయ భావజాలంతో ముందుకు వెలిసిన సమాజాన్ని మూఢత్వంతో నింపి మతం పేరుతో అధికారాన్ని చేపట్టాలని మతోన్మాద శక్తులు చూస్తున్నట్టు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేటు శక్తులకు దారాదత్తంగా అప్పజెప్పి సి ఏ ఏ , ఎన్ ఆర్ సి ల పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను గీస్తున్నారని దళితుల మీద మైనార్టీ వర్గాల మీద దాడులు జరుగుతున్న మౌనాన్ని ప్రదర్శిస్తూ మతం పేరుతో అధికారం చేపట్టాలని చూస్తున్నట్టు ఇలాంటి మతోన్మాద శక్తులను మనం వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అదే తరుణంలో నూతన విద్యా విధానాన్ని కూడా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జె గణేష్, ప్రియంక, రాజు, సంతోష్, సౌధర్య తదితరులు పాల్గొన్నారు.



## కేటీపీ ఎస్ -5, 6 దశలలోడాక్టర్. బి . ఆర్ . అంబేత్కర్ జయంతి ఉత్సవాలు.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కేటీపీ ఎస్–5 స్టేజి ఎంసి ఆర్ హాల్ లో కేటీపీ ఎస్–5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం . ప్రభాకర రావు అద్వర్యంలొ డాక్టర్. బిఆర్.అంబేత్కర్ 133 వ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా ప్రభాకరరావు డాక్టర్. బిఆర్ అంబేత్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి పుశ్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగినది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప న్యాయ, ఆర్ధిక, రాజనీతి శాస్త్ర నిపుణుడు, ప్రపంచ మేధావి, సహన శీలి, దళిత బహుజనోధారకుడు, భారత జాతి ముద్దుబిడ్డ, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న ఐన అంబేత్కర్ జీవితాన్ని స్పూర్తిగా తీసుకోవాలన్నారు. కార్మికులు, ఇంజనీర్లు పనిచేసి సంస్థకు అలాగే రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, అంబేడ్కర్ ఆనాడు సమాజానికి, స్త్రీ జనోధరణకి, అంటరానితనం నిర్మూలనకు, వితంతువులకు చేసిన సేవలను అలాగే రాజ్యాంగ రచనలొ ఆయన పడిన శ్రమను కూలంకుశంగా వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో అథిధులుగా కేటీపీ ఎస్–5, 6 దశల ఎస్ఏ లు, టి.సత్యనారాయణ, జి.వి. ధర్మారావు, బి.మొక్షవీర్, ఇంచార్జి డివై.సి.సి.ఏ జార్జ్, ఇంచార్జి ఎస్ఏ లు ఎస్.సునీల్, ఎం రాజు, ఎస్ పి ఎఫ్ ఇంచార్జి, ఆర్ఐ జవహర్, వెల్ఫేర్ ఏడిఏ భాగ.రాధా కృష్ణ, వివిధ సంఘాల, అసోసియేషన్‌ల ప్రతినిధులు కేటీపీ ఎస్–5,6 దశల కార్మికులు, ఇంజనీర్లు, అధికారులు, ఆర్టీసన్ లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది.



## డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన సీపీఎం,సీఐటీయూ.





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సీపీఎం,సీఐటీయూ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కే వీ పీ ఎస్, ఆవాజ్ ల ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు పట్టణం,మండల భూ పోరాట కేంద్రం దేవులపల్లి యాకయ్య నగర్ లలో అంబేత్కర్ విగ్రహానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో అబ్దుల్ నబి,తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, ఎస్ కే ఖాదర్ లు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేత్కర్ జయంతి సందర్భంగా నివాళు లు అర్పించడం అంటే ఆయన నడిచిన బాట లో నడవాలని,ఆయన రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. నేడు మన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌకిక వాదాన్ని,ఫెడరలిజాన్ని కాపాడు కోవాలనీ పిలుపునిచ్చారు.నేడు ఓట్ల కోసం మతాల మధ్య చిచ్చు పెట్టి,మన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజా స్వామ్యన్ని ఖూనీ చేస్తున్న బీ జే పి ని రానున్న ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఓడించాలని,ఓటు ద్వారా తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా సీఐటీయూ సామాజిక ఉద్యమ నిధిని వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లోనాయకులు కూకట్ల శంకర్, చుక్కా రాంచందర్, దారవత్ రాందాస్, హుస్సేన్ వీరభద్రం వెంకన్న, రాజు, కుమార్ విజయ,సంతోష, కౌసల్య కోటమ్మ సుజాత రాణి జ్యోతి రజియా, ఖైరున్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పంపిణీ చేసిన ఇండ్లు నివాసయోగ్యంగా ఉన్నాయా??

**–సేవ్ కొత్తగూడెం అండ్ సేవ్ మున్సిపాలిటీ నాయకులు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )–మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు పంపిణీ చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నివాసయోగ్యంగా ఉన్నాయా లేదా తేల్చాలని, నివాసయోగ్యంగా లేకపోతే తక్షణమే వాటిని కూల్చివేయాలని, అదే స్థలం లబ్ధిదారులకు ఇవ్వాలని, నివాసయోగ్యంగా ఉంటే గృహాలలో గృహప్రవేశాలు ఎప్పుడు చేయిస్తారో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పాలని సేవ్ కొత్తగూడెం అండ్ సేవ్ మున్సిపాలిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే పలు గృహాలు పూర్తి అయి నిరుపయోగంగా ఉన్నాయని గత 15 ఏళ్లుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరుగుతూనే ఉందని అవి అసంపూర్తిగా ఉండంగానే గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు డ్రా తీసి లబ్ధిదారులకు ఫ్లాట్ నంబర్లు కేటాయించారని వారు తెలిపారు. మరి అవి ఎన్నికల కోడ్ ముగియగానే ఎప్పుడు గృహప్రవేశం చేయిస్తారో అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపాల్సిన బాధ్యత ఉందని ప్రతి లబ్ధిదారుడు ఎన్నికల ప్రచారం కోస్తున్న ప్రజా ప్రతినిధులను అడగాలని వారు డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి





**- అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి**

**- జిల్లా ఎస్పి రోహిత్ రాజు**

**- జిల్లాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్, ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త అని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి మన దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు, రమేష్, కరుణాకర్, ఆర్ఐలు రవి, నరసింహారావు, సుధాకర్, కృష్ణారావు, నాగేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- కొత్తగూడెం బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో**

కొత్తగూడెం బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, అంబేద్కర్ ప్రపంచ స్థాయి న్యాయవాది, సంఘ సంస్కర్త, మన దేశంలో మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, భారతదేశంలో దళితోద్ధరణ ఉద్యమం వెనుక ఉన్న శక్తిగా ఆయన ఘనత పొందారని కొనియాడారు.

**- బీఎస్పీ అధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా అసమానతలను ఆయుధంగా మలుచుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి, పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.చిన్నతనం నుంచి సామాజిక వివక్షను ఎదుర్కొన్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకున్నారాన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందని, భారత రాజ్యాంగం బలహీనవర్గాలకు స్వర్ణకలమని పేర్కొన్నారు. తన చదువును,జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల అభివృద్ధికి అంకితం చేశారని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

**- ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి**

ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ రెహమాన్, ఎస్‌జిఎఫ్ జిల్లా ఉమేన్స్ గిల్డ్ అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరిన్నా, ముఖ్య సలహాదారు ఎం.జ్యోతిరాణి, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, ప్రధాన సలహా దారుడు రామకృష్ణ, ప్రధాన భాద్యులు జరినాబీ, బొడ్డు కవిత, అంజమ్మ, కళ్యాణి,బొడ్డు శ్రీనివాస్, విజయ్ కుమార్, డింపుల్ శర్మ, మధులు పూలమాలలు వేశారు.

**- సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని మార్కెట్ ఏరియా







రుద్రంపూర్‌లో భారతరత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్‌హాల్‌లో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిదంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముందుగా రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎస్‌సి అండ్ ఎస్‌టి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, సింగరేణి ఎస్‌సి అండ్ ఎస్‌టి అసోసియేషన్ లైసన్ ఆఫీసర్స్, పెద్ద మొత్తంలో హాజరైన అంబేద్కర్ అభిమానులు పూలమాలలతో అలంకరించారు.

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో**

టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని టీచర్స భవన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 113 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబల్లి నర్సిరెడ్డి బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలని కోరారు. అందరు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని భారత రాజ్యాంగాన్ని కచ్చితంగా అమలు పరచాలని కోరారు.

**- ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో**

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 133 వా జయంతి ఉత్సవాలలో ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియావైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, యూనియన్ శ్రేణులు పాల్గొని ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని, భారత ప్రజలందరికీ ఓటు హక్కుతో పాటు , మనిషిని మనిషిగా గౌరవించే విధంగా ఈ దేశంలో పుట్టిన ప్రతిఒక్కరు అందరు సమానులే అని, నిర్వచించి ఆచరించే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచ దేశాల్లో ఉన్నటువంటి మేధావులు విజ్ఞానవంతులు శాస్త్రవేత్తలు ఎవరికి రాని గౌరవాన్ని ఒక బిఆర్ అంబేద్కర్ పుట్టినరోజును నాలెడ్జ్ ఆఫ్ డే, ప్రకటించడం అనేది ఈ దేశంలో పుట్టినందుకు మనందరం గర్వపడాలని, కార్మికుల, మహిళల చట్టాలను ముందు చూపుతో నిర్మించిన గొప్ప మేధా సంపత్తి కలిగిన నాయకుడు అంబేద్కర్ సమసమాజ స్థాపనకై ఆయన చేసిన కృషి, పోరాటం మరువలేనిదన్నారు ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల సాధనకై కృషిచేయాలని పిలుపునిచ్చారు.

**- ఎంపిటిసి కూసన ఆధ్వర్యంలో**







భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం ఎంపీటీసీ కూసన వీర భద్రం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కూసన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి అసమానతలు, అంటరానితనంనీ రూపుమాపడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆ మహనీయుని కృషివల్లే ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ ఫలాలను అందుకుంటున్నారన్నారు.

**- జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోరే భాస్కర్ రావు, సంకుబాపన అనుదీప్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి అసమానతలు, అంటరానితనంనీ రూపుమాపడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆ మహనీయుని కృషివల్లే ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ ఫలాలను అందుకుంటున్నారని అంబేద్కర్ దూరదృష్టి వల్లనే 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని ఆ మహనీయుడు ఆర్టికల్ 3 నీ రాజ్యాంగంలో పొందుపరిచి ఉండకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగేది కాదని వారన్నారు.

**- సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో**

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమాల ప్రదాత, సమ సమాజం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి , అస్పృశ్యతను వ్యతిరేకంగా దేశాన్ని ఏకం చేసిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా సమాజ నిర్మాణం కోసం కలిసికట్టుగా కుల మతాలకతీతంగా నడుం బిగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక హనుమాన్ బస్తి సెంటర్లో జరిగిన అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 133 సంవత్సరాలు గడిచినప్పటికీ ఒక వ్యక్తికి దేశ ప్రజలు మొత్తం నీరాజనం పట్టి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం కొందరికే మాత్రమే సాధ్యమవుతుందని, అటువంటి మహా మేధావులలో బిఆర్ అంబేద్కర్ ప్రధానస్థానంలో ఉంటాడని అన్నారు.

**- బిఎస్ఎన్ఎల్ ఆద్వర్యంలో**

స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నందు ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలో, పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నందు నవ భారత నిర్మాత, భారత రాజ్యాంగ పితామహుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బిఎస్ఎన్ఎల్ అధికారులు అతిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు.

**- పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ఆధ్వర్యంలో**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం అంబేద్కర్ చమన్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ పూలమాలవేసి 133 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పదో వార్డులోని అంబేద్కర్ చమన్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికో, ఒక మతానీకో సంబంధించిన వ్యక్తి కాదని ,ఆయన అన్ని వర్గాలకు మతాలకు సంబంధించిన అందరి వాడిగా కీర్తించబడుతున్నారని పేర్కొన్నారు .

**- ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో**











కొత్తగూడెం డిపో నందు ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.. ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ వి. జాకబ్, డిపో అధ్యక్షులు ఇసనపల్లి.శామ్యూల్, రీజియన్ సభ్యులు ఈ.వి.ల్, డిపో కోశాధికారి కేఎస్ రావు,సీనియర్ నాయకులు రాములు, డిపో నాయకులు బి.ఎన్.రావు, శంకర్, నరసయ్య, టీ.వీ రావు.ఇల్లందు ఎస్‌డబ్ల్యూఎఫ్ కమిటీ నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన జాతుల వారికి ఆదర్శ పాయుడని, కుల వివక్షత ను నిర్మూలించినాడు అని, అంటరానితనాన్ని సమాజం నుండి దూరం చేశాడని, ప్రతి ఒక్కరూ ఈ సమాజంలో ఈ దేశంలో స్వేచ్ఛగా ఉన్నారు అంటే, ఆ ఘనత డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

**- ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో**

బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ సీనియర్ నాయకులు దాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది.



# జార్జిరెడ్డి స్ఫూర్తితో మతోన్మాదాన్ని ప్రతిఘటిద్దాం



**– ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు)**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాత జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఏ సాంబలి పాల్గొని మాట్లాడుతూ..... ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థిగా అణు భౌతిక శాస్త్రంలో బంగారు పతకం సాధించిన గొప్ప మేధావి జార్జిరెడ్డి అని తెలుగు నేలపై జరిగిన వివిధ రైతాంగాల, ప్రజల పోరాటాల స్ఫూర్తి, చేగువేరా ఉత్తేజంతో అసమానతలు లేని సమాజాన్ని కాంక్షిస్తూ జ్ఞానానికి మూలమైన చదువులో మార్పు రావాలని కోరుతూ నాడు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న అరాచకాలకు పెత్తందారి పోకడలకు వ్యతిరేకంగా పిడిఎస్ అనే సంస్థను స్థాపించి ప్రగతిశీల ఉద్యమాలకు అధ్యం పోసాడని ఈ క్రమంలోనే మతోన్మాద గుండాలు జార్జి ఎదుగుదలను ఓర్చుకోలేక 1974 ఏప్రిల్ 14న ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఎన్నికల ప్రచారంలో ఉన్న కా..జార్జిరెడ్డిని అత్యంత క్రూరంగా హత్య చేశారని నాడు జార్జిరెడ్డిని భౌతికంగా వారు హతమార్చారే తప్ప నేటికీ జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తి విద్యార్థులను వెన్నంటే ఉందని జార్జిరెడ్డి స్ఫూర్తితో నాడు-నేడు అనేకమంది విద్యార్థిలు ఉద్యమాల్లోకి వచ్చారని నాడు జార్జి రెడ్డిని హత్య చేసిన మతోన్మాద శక్తులే నేడు దేశంలో అధికారంలో ఉన్నారు అని పార్లమెంటరీ నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలాన్ని పెంచుతూ నూతన విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేయాలని చూస్తున్నారని శాస్త్రీయ భావజాలంతో ముందుకు వెలిసిన సమాజాన్ని మూఢత్వంతో నింపి మతం పేరుతో అధికారాన్ని చేపట్టాలని మతోన్మాద శక్తులు చూస్తున్నట్టు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేటు శక్తులకు దారాదత్తంగా అప్పజెప్పి సిఎఎ, ఎన్ఆర్‌సిల పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను గీస్తున్నారని దళితుల మీద మైనార్టీ వర్గాల మీద దాడులు జరుగుతున్న మౌనాన్ని ప్రదర్శిస్తూ మతం పేరుతో అధికారం చేపట్టాలని చూస్తున్నట్టు ఇలాంటి మతోన్మాద శక్తులను మనం వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అదే తరుణంలో నూతన విద్యా విధానాన్ని కూడా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జె గణేష్, ప్రియంక, రాజు, సంతోష్, సౌధర్య తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**– భారతజాతి గర్వించదగిన మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్**

**– జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల, ఎమ్మెల్సీ అలుగు నర్సిరెడ్డి**





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సామాజిక న్యాయం కోసం సమసమాజ స్థాపన కోసం భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలు సమానంగా జీవించడం కోసం. సమాజంలో అట్టడుగున జీవిస్తున్న బలహీన వర్గాలు దళిత వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తాను అపరిమిత మీద వారు రాసిన రాజ్యాంగమే మీరు భారత దేశ అభివృద్ధికి సమైక్యతకు దిశ నిర్దేశాన్ని సూచిస్తున్నదని. ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎమ్మెల్సీ అలుగు నర్సిరెడ్డి ఉద్ఘాటించారు. భారతరత్నం అంబేద్కర్ 133వ జయంతి వేడుకల సందర్భంగా భారతరత్నం అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో వారు పాల్గొని ప్రసంగించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), రిటైర్డ్ సింగరేణి జిఎం అందేలా ఆనందరావు, సభా ధ్యక్షత వహించిన భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, లిడ్ క్యాప్ సంస్థ రాష్ట్ర నాయకులు కూసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమాజంలోని అసమానతలను అంతరాలను తొలగించడమే కాకుండా భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లను పొందుపరిచి వారి జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బోధించు సమీకరించు పోరాడు అనే నినాదాన్ని సమాజానికి అందించి భారతదేశంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగించాలని చట్టసభల్లో పోరాడి గెలిచిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాతృశ్రీ స్వచ్ఛంద సంస్థ అధినేత అభ్యుదయ మహిళా నాయకురాలు బడికెల పుష్పలత ఆధ్వర్యంలో అతిథులకు సీనియర్ దళిత నేతలందరికీ పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. చివరగా భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. అందరికి స్వీట్లు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జెబిశౌరి, మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతిరావు, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్, ప్రముఖ బీఎస్పీ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, న్యాయవాదులు అబ్దుల్ రజాక్, మారపాక రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, గిరిజన నాయకులు లావుడియా సత్యనారాయణ, వాసం రామకృష్ణ, బోడ గణేష్, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అంతటిపాల్, యువ నాయకులు కొప్పురి నవతన్, ఉపాధ్యాయ నాయకులు డి.సుధాకర్, మైనారిటీ నాయకులు తోతా సల్మాన్, మహిళా నాయకురాళ్ళు బడికెల పుష్పలత, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మునీల, డాక్టర్ కొచ్చెర్ల కమలారాణి, కల్పన, భవాని, ప్రియదర్శిని, విక్టర్ యువ నాయకులు సాయి, సుధీర్, సంజయ్, దాసి కిరణ్, సుమన్, సాయి, సస్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలి

**ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీచర్ ఎమ్మెల్సీ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) భజిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరిగిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఎన్రోల్మెంట్ పై జిల్లా వర్క్ షాపు జిల్లా అధ్యక్షుడు బి.కిషోర్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగాఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంట్ ఎంతో ఆందోళనకరంగా పడిపోతున్నదని ప్రస్తుతం ఉన్న వసతులు, టీచర్లతోనే ఎన్రోల్మెంట్ ఎంచుకునే అవకాశాలు చూడాలని చెప్పారు. అదేవిధంగా తరగతికి ఒక గది, ఒక టీచరు, ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేయాలని ప్రజలు డిమాండ్ చేసే విధంగా ఉండాలని దానికి అవసరమైన కార్యాచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను అవసరం ఉన్న చోట ఉన్నత పాఠశాలుగా అప్గ్రేడ్ చేయాలని, అవసరం లేని చోట ప్రాథమిక పాఠశాలగా డి గ్రేడ్ చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో నమోదు పెరిగితే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యే అవకాశం ఉందని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన టీఎస్ యుటిఎఫ్ కార్యకర్త లుగా మీరందరూ పాల్గొని ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంటును పెంచుటకు విశేషమైన కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా, మండల ప్రధాన భాద్యులతో, ఉపాద్యాయులతో ముఖాముఖి పాల్గొని పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి అవకాశం ఉన్న మార్గాలు తెలియజేసారు. ఆ మార్గంగా టిఎస్‌యుటిఎఫ్ ప్రయాణించాలని కోరారు. వర్క్ షాప్‌లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వి.వరలక్ష్మి, జిల్లా కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.వెంకటేశ్వర్లు ఎం.పద్మారాణి, డి.తావూరియా ఎస్.విజయ్ కుమార్, డి.దాసు, బి.బిక్కు, ఎం.రాజయ్య, టి.జయరాజు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వ మానవుడు బాబాసాహెబ్ అంబేద్కర్

**–సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పట్టణ అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ 133వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం బండి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి సభలో పాల్గొని వారు మాట్లాడారు. భారతదేశంలో అనాదిగా కుల వ్యవస్థ అంటరానితనం అనే అనగారిన బడుగు బలహీన వర్గాలను దీనస్థితికి తీగజార్చాయన్నారు.అంబేద్కర్ నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా, స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాటం చేశాడనీ, అన్ని వర్గాల ప్రజల సమస్యలను ప్రశ్నించాడని తెలిపారు. సామాజిక ఆర్థిక రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్ అని అన్నారు.కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని కార్మిక చట్టాలను మార్చి రైతు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని నెట్టింట్లో ముంచి కేంద్ర విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా అసమానతలు లేని సమ సమాజ స్థాపన కోసం పోరాడే నాయకులను పార్లమెంటుకి పంపాలన్నాన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు.... సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడుసు మిల్లి సాయిబాబా,సిపిఐ మండల కార్యదర్శి వీ సంశెట్టి పూర్ణచంద్రరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు.బండి నాగేశ్వరరావు, ఏఐటియూ సి కె టీపీఎస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్,సిపిఐ ప్రజాసంఘాల నాయకులు ,ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వీ సంశెట్టి విశ్వేశ్వరరావు, నరహరి నాగేశ్వరరావు, మడుపు ఉపేందర్ చారి, వైఎస్ గిరి వెంకట్రామయ్య, ఆవులసతీష్, ఎస్ కే లాల్ పాషా, కుర్రు రమేష్, రామకృష్ణ, ఉపేందర్ రెడ్డి, గుండాల సృజన్, జె లింగేశ్వర్, పివిన్ రావు, కెటిపిఎస్ రిటైర్డ్ ఏఈ, తదితర ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ పరిరక్షణ నాయకులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది 24/7 సేవలు అమోఘం

**– డిఎస్‌పి షేక్ అబ్దుల్ రెహమాన్**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్ర అగ్నిమాపకశాఖ కార్యాలయం నందు అగ్ని నివారణ చర్యలు చేపడదాం – దేశ సంపదను కాపాడుదాం అనే నినాదంతో ప్రజలను చైతన్య పరిచేందుకు గానూ గోడ పత్రికలను కరపత్రాలను ముఖ్యఅతిథి డీఎస్పీ షేక్ అబ్దుల్‌రెహమాన్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది 24/7 సేవలు అగ్నిప్రమాద సమయాల్లోనే కాకుండా వరదలు, రోడ్డు రైలు ప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో కూడా ప్రజలకు సేవచేయటం పట్ల అగ్నిమాపక శాఖ సిబ్బంది ని ముఖ్య అతిథి అభినందించారు. ఈ వేసవి కాలంలో విధుల పట్ల చాలా చురుకుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఫైర్ ఆఫీసర్ జి.పుల్లయ్య , 1వ పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు షేక్ దస్తగిరి, అగ్నిమాపక సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ షేక్ సైదులు, కానిస్టేబుళ్లు ఎస్.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, షేక్ హాజార్, ఎం.సురేష్, కె.ప్రశాంతరెడ్డి, ఎం.శివకృష్ణ, ఎం.ప్రతాప్, జి.కార్తీక్‌లు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం పెనుబల్లి అంబేద్కర్ నగర్, వియ్యం బంజర గ్రామం అంబేద్కర్ సెంటర్, అడవి మల్లెల పల్లె ప్రకృతి వనం, మండాలపాడు అంబేద్కర్ నగర్ కాలనీలో ఆయా గ్రామాల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ కుల, మత వర్గాలకు అతీతంగా భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరు ఉన్నత స్థాయికి ఎదగాలి

**విజ్ఞాన్ స్కూల్ ఆత్మీయ సమ్మేళనంలో బొర్రా రాజశేఖర్**

**అంబేద్కర్ కు జయంతి సందర్భంగా నివాళి**



**వైరాసూర్యరూరల్:**

విద్యార్థులందరు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. వైరా టౌన్ లో ఉన్నటువంటి విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం నిర్వహించిన పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన స్ఫూర్తితో పిల్లలందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే నవోదయలో సీట్ సాధించిన విద్యార్థులు జే.పావని, కే. వరుణ్ తేజ్ లను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ జయప్రకాశ్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి మా వంతు కృషి చేస్తమన్నారు. ప్రిన్సిపాల్ దిలీప్, స్టాప్ పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# తగలబడుతున్న హరితహారం మొక్కలు

**ఆర్అండ్బి రోడ్ల వెంట వేసిన మొక్కలను తగలబెడుతున్న రైతులు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణకు హరితహారం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిషాత్మంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం లో భాగంగా అటవీ శాఖ వారు ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటారు. వాటికి సరైన రక్షణ లేక పొగ మిగిలిన మొక్కలను రైతులు తగలబెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అటవీ శాఖ అధికారులు గ్రామాలలో రైతులను చైతన్యపరిచి చెట్ల పెంపకంపై అవగాహన కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం కొరకు ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం పరిశీలించారు. సుమారు 40 ఎకరాల్లో బల్లెపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో వైద్య కళాశాల నిర్మించనున్న స్థలాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్ లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ లను పరిశీలించారు. హైవే కు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ వుండి, విజుబుల్ గా ఉండాలని ఆయన తెలిపారు. స్థలమంతా కలియతిరిగి, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహాశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు ఉన్నారు.





# డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 14, సూర్య న్యూస్**

భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై వివక్షత ను రూపుమాపటానికి మహిళలు ,కార్మికుల హక్కుల కోసం పోరాడడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు భీమ్ రావ్ అంబేద్కర్ ను ప్రతిరోజు మనం స్మరించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, గాదె చెన్నారావు, చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, కౌన్సిలర్ ధూదిపాళ్ల రాంబాబు,ఐ శ్రీనివాసరావు, సుఖ భోగి రాము, పింగుల శామ్యూల్, టి అర్జున్ రావు పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహానికి సండ్ర నివాళి**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అద్దంకి అనిల్, నడ్డి ఆనంద్ రావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ , జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు , మండల పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు, ఆచంట నాగ స్వామి, షేక్ రహమతుల్లా, బానోత్ విజయ్, శివ, చీకటి వసంతరావు, పండు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సిపిఎం జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు, సిపిఎం టౌన్ కార్యదర్శి రావుల రాజబాబు ,సిఐటియు కెవిపిఎస్ నాయకులు కొలికి పోగు సర్వేశ్వరరావు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ ,భాస్కర్ ,లక్ష్మణ్ ,కేశవరావు ,దాసు, మురళి ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన సంత దేవాలయ చైర్మన్ ఐలయ్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 14) సింగరేణిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి (సంత) ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య ఆదివారం రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిశారు. ఖమ్మంలో మంత్రిని కలిసి సింగరేణి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలో సస్యశ్యామలం చేయటానికి కృషి చేయాలని, ప్రాజెక్టు నీటికి బుగ్గవాగుకు అనుసంధానం చేయాలని మంత్రిని వేడుకున్నారు. మండల సమస్యలపై మంత్రి సానుకూలం స్పందించినట్లు ఐలయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు ఉన్నారు.



# బెల్ట్ షాపులపై దాడులు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలంలోని బెల్ట్ షాపులపై స్థానిక ఎస్ఐపి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్ముతున్న పలువురి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఒక ప్రకటనలోతెలిపారు.



# భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన మార్గంలో అందరూ నడవాలి

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**ఖమ్మం (సూర్య బ్యూరో) :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు ఆదివారంజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తో కలిసి అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా మార్గంలో మనందరం నడవడమే ఆయనకు మనం అర్పించే నిజమైన ఘన నివాళి అని తెలిపారు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు

భారతరత్న అంబేద్కర్ భారతదేశంలో పుట్టడం మనందరి అదృష్టం గర్వకారణం అని,ప్రపంచ మేధావిగా ప్రపంచంలో ఉన్న అన్ని దేశాల చట్టాలను అధ్యయనం చేసి దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన సామాజికవేత్త అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్యయుతంగా బలమైన పునాదులతో ఈ దేశం నిర్మించబడింది అంటే అంబేద్కర్ ఇచ్చిన భారత రాజ్యాంగం ఫలితమేనని స్పష్టం చేశారు. అసమానతలు, తారతమ్యాలతో, సంక్లిష్టంగా, వ్యవస్థీకృతమైన ఈ దేశంలో ఎలాంటి రక్తపాతం లేకుండా రాజ్యాంగం అనే గ్రంథం ద్వారా అనేక మార్పులకు నాంది పలికిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలకు సమానమైన హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచిన తాత్వికవేత్త అంబేద్కర్ అని,కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కార్మిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి కార్మిక పక్షపాతిగా నిలిచారన్నారు. సామాజిక, ఆర్థిక, అసమానతలు లేకుండా ప్రతి పౌరునికి సమానంగా ఓటు హక్కు కల్పించి కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి వరం అందించిన గొప్ప రాజనీతజ్ఞుడు అని తెలిపారు విప్లవాత్మకమైన ఆలోచనతో భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించి ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశంగా నిలబడటానికి కారకులు అనిభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని ఇప్పటి వరకు తూ.చా తప్పకుండా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మార్చాలని కొన్ని పార్టీలు కుట్రలు కుయుక్తులు చేస్తున్నాయని భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యవాదులు రాజ్యాంగ ప్రేమికులు ఏకం కావాలాన్నారు. భారత రాజ్యాంగం పరిరక్షనే ప్రజాస్వామ్య పరిరక్షణ అని భారత రాజ్యాంగం మార్చడం అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం కూలిపోతే పౌరులకు వాక్ స్వాతంత్రం, ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని,భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ శ్రేణులు నడుం బిగించి ముందుకు కదలాలని పిలుపు నిచ్చారు. తెలంగాణలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ స్ఫూర్తితో వడి వడిగా అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నదని అప్పులతో కూడిన రాష్ట్రాన్ని చిందరవందర చేసి చేతికిచ్చినప్పటికీ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసే ఏజెన్సీ మహిళలకు గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులను చెల్లించామని,ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సంవత్సరాల తరబడి వేతనం లేనటువంటి స్వీపర్లకు, ఆశ, అంగన్వాడి వర్కర్లకు ప్రతినెల వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న డైట్ బిల్లులను చెల్లించామని సమాజంలో సగభాగం ఉన్న మహిళలు ఆర్థిక సాధికారత సాధించడానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన వడ్డీ లేని రుణాలను తిరిగి ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిన్నటి వరకు మహిళలకు ఇచ్చిన రుణాలపై వడ్డీలను ఈ ప్రభుత్వమే చెల్లించిందన్నారు. లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఆర్థికంగా అందించి వారిని బలోపేతం చేయడం కోసం ప్రభుత్వమే వారికి ఇచ్చిన రుణాలపై వడ్డీలను చెల్లిస్తుందని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమీకరించిందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తున్నామని,మహిళలకు 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర గ్యారెంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి ప్రజలు తలెత్తుకొని ఆత్మగౌరవంతో బతికే విధంగా అంబేద్కర్ స్ఫూర్తితోనే గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన ప్రజలకే అంకితం

**బిఆర్ఎస్ పై భట్టి ఫైర్**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం భావ స్వేచ్ఛ లేకుండా పదేళ్లు పాలన చేసిన బిఆర్ఎస్ పాలకులు తగుదునమ్మా అని కాంగ్రెస్ ప్రజా పాలనపై ప్రగల్భాలు పలకడం శోచనీయమన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి సెక్రటేరియట్ కు రాకుండా ప్రజలను కలవకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు నీతి సూత్రాలు వల్ల వేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. విద్యుత్తు రంగాన్ని గందర గోళంలోకి నెట్టేసి, 7 లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన గత పాలకులు,ఇందిరమ్మ రాజ్యంలో నాణ్యమైన కరెంటును అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కరెంటు ఇవ్వట్లేదు అని విమర్శలు చేయడం సరికాదన్నారు. లత్కోర్లు ఈ రాష్ట్రాన్ని ఏలుతున్నారని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దిగజారి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

కాంగ్రెస్ మూడు నెలల ప్రజాపాలనపై, గత బిఆర్ఎస్ పరిపాలన చేసిన పదేళ్ల పాలనపై చర్చకు సిద్ధంఅని సవాల విసిరారు. కాళేశ్వరం, సాగునీటి ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల రుణాలు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై భారం వేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని కాళేశ్వరం ప్రాజెక్టు విద్యుత్ బిల్లు పదివేల కోట్ల రూపాయలు చెల్లించే దుస్థితి చేసిన నాటి పాలకులు అని అన్నారు. యాదాద్రి , భద్రాద్రి పవర్ ప్రాజెక్టు పనులను టెండర్లు లేకుండా ఇష్టారాజ్యంగా నామినేషన్ పద్ధతిపై ఇచ్చిన గత ప్రభుత్వంఆబద్దాలకోరు మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు చెప్పే మాటలపై ప్రజలు లెక్కలతో సహా ప్రశ్నించాలన్నారు. మాయ మాటలు చెప్పి బురిడీ కొట్టించాలని చూస్తున్న మాజీ సీఎం కేసీఆర్ ను నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. అనాలోచితంగా దుర్బుద్ధితో గత పాలకులు యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును మొదలుపెట్టారని గత పాలకుల అలసత్వం అశ్రద్ధ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రాజెక్టు వ్యయం 35 వేల కోట్ల రూపాయలకు పెరిగి ప్రభుత్వానికి గుదిబండగా తయారైందన్నారు.

350 కిలోమీటర్ల దూరం నుంచి బొగ్గు రవాణా చేయడం వల్ల ముడి సరుకు వ్యయం పెరగనుందని బొగ్గు దొరికే ప్రాంతంలో పవర్ ప్లాంట్ పెట్టాలి కానీ అవినీతి అక్రమాలు చేయాలని బొగ్గు రవాణాకు దూరంగా యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని విమర్శించారు. 2015 సంవత్సరంలో మొదలుపెట్టిన యాదాద్రి పవర్ ప్లాంట్ కు పర్యావరణ అనుమతులు తీసుకురాలేదన్నారు. పర్యావరణ అనుమతుల కోసం తప్పుడు సమాచారం ఇవ్వడంతో 2022 సెప్టెంబర్ 30న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సదరన్ జోన్ చెన్నై పర్యావరణ అనుమతులను సస్పెండ్ చేసిందని, 2023 డిసెంబర్ 6 వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ పర్యావరణ అనుమతుల కోసం భారత ప్రభుత్వం వద్ద ఎలాంటి చొరవ చూపలేదని అన్నారు.

ఇంపోర్టెడ్ బొగ్గు తీసుకువచ్చి కాలుష్యం లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తామని తప్పుడు సమాచారం ఇచ్చి భారత ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రజలను బిఆర్ఎస్ పాలకులు మోసం చేశారన్నారు. బిఆర్ఎస్ పాలకుల అలసత్వం అశ్రద్ధ వల్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ వ్యయం 25వేల కోట్ల నుంచి 35వేల కోట్ల రూపాయలకు పెరిగి ప్రజలపై పది వేల కోట్ల అదనపు భారం పడిందని అప్పటి యుపిఎ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ప్రజల భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విభజన చట్టంలో 4వేల మెగావాట్ల విద్యుత్తును కేటాయిస్తూ చట్టంలో పొందుపరిచారని గుర్తు చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు చట్ట ప్రకారంగా రావలసిన విద్యుత్తు తయారు చేసే ఎన్టిపిసిని విస్మరించి కమిషన్ల కక్కుర్తి కోసం ద్రోహ బుద్ధితో యాదాద్రి, భద్రాది పవర్ ప్రాజెక్టు పనులను మొదలుపెట్టారన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలు తక్కువ ధరకు అందించే విద్యుత్తు కోసం ఎదురుచూస్తున్నారని రానున్న 25 సంవత్సరాలు రూ. 5.59లకు యూనిట్ చొప్పున సోలార్ విద్యుత్ అందించడానికి సోలార్ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఎన్ టి పి సి విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల యూనిట్ కు దాదాపు 9 రూపాయల వ్యయం అవుతుందని సోలార్ విద్యుత్తు యూనిట్ కు ఐదు రూపాయల 59 పైసలకే ప్రజలకు అందే పరిస్థితిలో.... యూనిట్ కు 9 రూపాయల వ్యయంతో తయారయ్యే ఎన్ టి పి సి విద్యుత్తు అవసరమా ప్రజలు ఆలోచించాలన్నారు.

పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలను అవినీతి అక్రమాలను తప్పకుండా బయటకు తీస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పంచాయితీరాజ్ సంఘటన్ ఏ ఐ సి సి. కన్వీనర్ కిరణ్ ముగభాత్సవ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర ఓ .బి. సి సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ ఓ .బి.సి. సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య , మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాల గంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, సైదులు నాయక్, రాపర్తి శరత్ ,మిక్కిలినేని నరేందర్, బొజెడ్ల సత్యనారాయన, వెనిగండ్ల సత్యనారాయన, బాలాజి నాయక్, సంపటం నరసింహారావు,తవిడబోయిన రవి, గజ్జెల్లి వెంకన్న, గంగరాజు యాదవ్, కమతం రామక్రిష్ణ, బీరెడ్డి రమేశ్, గడ్డం వెంకటయ్య,ఏలూరి రవికుమార్,అనిల్ కుమార్, పాషా, బుల్లెట్ బాబు, ఐనాల నరసింహారావు, మట్టా రవీందర్ రెడ్డి, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

---

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వివిసి సంస్థల అధినేత వంకాయలపాటి వీరయ్య చౌదరి 25వ వర్ధంతి సందర్భంగా ఘాటు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిసి ట్రస్ట్ జ్ఞాపకార్థం ఉచిత అంబులెన్స్,పార్థివ దేహాలను తరలించే వైకుంఠ వాహనాలను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ట్రంకు రోడ్డులో తెలంగాణ సీడ్స్ ఆధ్వర్యంలో జరిగిన దస్త్ర పూజ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మలను ఎర్రం బలగంగాధర్ తిలక్ లు శాలువతో మంత్రి తుమ్మలను సత్కరించారు. కార్యక్రమంలో వివిసి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, దీపక్ చౌదరి,గుత్తా వెంకటేశ్వరరావు, మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు,రాపర్తి శరత్,పాలకుర్తి నాగేశ్వరరావు, ఆళ్ల అంజిరెడ్డి,నల్లమల ఆనంద్,బాణాల లక్ష్మణ్,బోజడ్ల సత్యనారాయణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బాగ్యనగర్ తండాలో ఘనంగా బోనాలు..

**ముగిసిన గ్రామదేవతల ప్రతిష్ఠ మహోత్సవాలు...**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 14) మండలంలోని భాగ్యనగర్తండా (మున్యాతండా)లో గ్రామదేవత విగ్రహాల ప్రతిష్ట అదివారం బోనాల సమర్పణతో ముగిశాయి. నూతనంగా ప్రతిష్టించిన గ్రామదేవతలకు గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి బోనం తీసుకెళ్ళి అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా బద్రాయి,ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు చేరుకొని అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. బోనాల సందర్భంగా ఆడబిడ్డలు బంధువులతో గ్రామంలో సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గుగులోతు కిషన్, గుగులోతు చిన్న, బానోతు లింగ, గుగులోత్ దాడ్ల, వాంకుడోత్ బాలియా, జర్పల హేమ్ చంద్, జర్పల హీరాలాల్, వాంకుడోత్ లాలు, వాంకుడోత్ శివలాల్, జర్పల సుదీప్, సందీప్, బీఆర్ఎస్ మాజీ మండల కార్యదర్శి అజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**– మహాత్మ జ్యోతిబాపూలే ,జయంతి శోభాయాత్ర**

**ఏప్రిల్ 14 ఖమ్మం : సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అబెంద్కర్ పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా ఘస్థానిక జడ్పీ సెంటర్ నుండి పూలే అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల నాయకులు మేధావులు విద్యావంతులు మహిళలు విద్యార్థులు వివిధ ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని మహాత్మ జ్యోతిబాపూలే భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల జయంతోత్సవాల పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలను పువ్వుల పల్లకి పైన ఉంచి డోలు సన్నాయి మేళాలతో ఖమ్మం నగర పురవీధుల్లో ఊరేగించారు. ఇట్టి శోభాయాత్రని ప్రముఖ గౌరవ అతిథులు గుద్దేటి వీరభద్రం . హెచ్ బసవయ్య. పెరుగు వెంకటరమణ యాదవ్. పెళ్లూరి విజయ్ కుమార్. పగిడిముక్కల విజయ్ కుమార్. శోభ నాయక్ ఏక లక్ష్మి. బానోత్ కిషన్ నాయక్. షేక్. రెహమాన్ తదితరులు బుద్ధ వందనం ఘటిస్తూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ప్రోగ్రాం కన్వీనర్ దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ జయంతి వర్ధంతి ఉత్సవాలను ప్రజలు తమ తమ సొంత ఖర్చులతో ఘనంగా నిర్వహించాలని వారి త్యాగ ఫలితాలు యావత్ ప్రపంచ దేశాలలో దిక్కులు పిక్కటీంచేలా చేయడమే మన లక్ష్యం అని. మన మహనీయులు ఈ దేశ మూలవాసులైన మనకు ప్రాణం పోశారని. మన మహనీయుల జయంతి సందర్భంగా రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు మహనీయుల త్యాగాలను స్మరించుకొని కన్నీటి పర్యాంతం చెందారు. ఇంత ఘనంగా మహనీయుల జయంతులు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ మహనీయుల జయంతులను సబ్బండ కులాల ద్వారా జరుపుకోవడం పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాత్రమే అవకాశం కల్పించిందని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభం అయిన శోభాయాత్ర మహాత్మ జ్యోతిబాపూలే ప్రాంగణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ముగింపు సభను ఏర్పాటు చేసుకొని మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో మంద వెంకటేశ్వర్లు పొడగంటి రాంబాబు. సంకినేని వంశీ. లింగన్న బోయిన లక్ష్మణ్. నెమలి కిషోర్. వీరమల్ల ఊర్మిల. ఏకలక్ష్మి. అరవపల్లి కోటేశ్వరరావు. కర్నే రామారావు.





కోలా ప్రవీణ్.%జూతీ%. దేవి. అనంతలక్ష్మి. మనీ. లింగం నాగేశ్వరరావు. కనకం జనార్ధన్. కొవ్వాకుల రవి. గన్నోజు గోవిందమ్మ. గద్దె వెంకటరామయ్య. తిప్పర్తి రమ్య. ఇనపనూరు నాగలక్ష్మి. రెడ్డి బోయిన వరలక్ష్మి. కందిమల్ల చంద్రశేఖర్. వీరమల్ల ఊర్మిళ.. కొప్పుల నాగమణి. కొవ్వాకుల రవి. నేరాల వంశీ. రాము. సురేష్. ఉసికల వెంకన్న. ఇండ్ల మహేష్. తుడుం అశోక్. చిట్టిపోలు చంద్రకళ. లింగన్న బోయిన సైదులు. కరకం జనార్ధన్. మేకల నాగేశ్వరరావు. ప్రభాకర్ ఘనసాల సైదులు. తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

## –బోనకల్ మండలంలో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని మండల కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండా, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాస్ లు అన్నారు. అదివారం మండల కేంద్రమైన బోనకల్ తో పాటు అన్ని గ్రామాలలో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ యూత్ కమిటీల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ మతానికి, జాతికి చెందిన వ్యక్తికాదని, సమాజహితంకోసం పాటుపడిన మహోన్నతవ్యక్తి అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించిన స్ఫూర్తిదాత అని పేర్కొన్నారు. అంతటి మహనీయుడి ఆశయాలను కొసాగించేందుకు అంతా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగానే ప్రభుత్వం నిరుపేదల కోసం వివిధ సంక్షేమ పథకాలను అందిస్తోం దన్నారు. అంబేద్కర్ చేసిన సేవలను స్మరించు కున్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం అంబేద్కర్ మన మీద ఉంచిన మొదటి బాధ్యత అని రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పై ఉందని అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకుంటూ అణగారిన వర్గాలు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తరచూ పోరాడాలని అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో సమానత్వం సాధించాలని యువకులు విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ప్రామాణికంగా తీసుకొని విద్యలో మరింత రాణించాలని రాజ్యాధికారం వైపు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తాటికొండ వెంకటరత్నం ,మాజీ వార్డు సభ్యులు ఉప్పర శీను, తేల్లూరి రమేష్ అంబేద్కర్ యూత్ సభ్యులు రవిప్రసాద్, మంద అశోక్ ముత్తుస్వామి అచ్యుతు పవన్ రమేష్ నాయక్ సూర్య బానోతు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం టీపీఎస్ఎస్ఏ.ఆధ్వర్యంలో జిల్లాలోని పలుచోట్ల ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు...

## –వేడుకలలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 14) మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల మానసిక వికలాంగులకు పండ్లు పులిహోర, బియ్యం, వితరణ చేయడం జరిగింది జిల్లాలోని పెద్ద తండా కారేపల్లి పేరేపల్లి చెన్నూరు ఖమ్మంలోని పలుచోట్ల ఈ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకల సందర్భంగా పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించి రాబోయే రోజుల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ ఆలోచన విధానంతో గ్రామ గ్రామాన ప్రచారం చేసి యువతకు స్ఫూర్తినిచ్చి భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని రాజ్యాధికారం అంతిమ లక్ష్యంగా పనిచేయాలని యువతని కోరారు. బాబా సాహెబ్ ఆసియాలను కలలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని విద్యార్థులు ముఖ్యంగా లక్ష్యంతో ముందుకు సాగాలని వారు యువతకు పిలుపునిచ్చారు వారి వెంట జగన్ భరత్ నెహ్రూ వెంకన్న రాందాస్ శ్రీను నరసమ్మ రాములు వెంకటేశ్వర్లు మానసిక రోగులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కబ'ఢీ' షురూ...!

**– అంతర్ జిల్లాల స్థాయిలో పోటీల నిర్వహణ**

**– కబడ్డీ కూతతో పోటీలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్......**

శ్రీరామనవమికి మూడురోజుల ముందే పాలేరు నియోజకవర్గంలో ఆహ్లాద వాతావరణం నెలకొంది. కూసుమంచి మండలం జీళ్లచెర్వుకు చెందిన పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కబడ్డీ కూత కూసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ క్రీడ కబడ్డీకి తొలి ప్రాధాన్యత ఇస్తూ పోటీలకు శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులను అభినందించారు. ఆహ్లాద వాతావరణంలో పోటీలను ముగించాలని కోరారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఉంటుందని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# జెఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక

**–డైరెక్టర్ వై. రాధాకృష్ణ**



**సూర్య మేజర్ న్యూస్......**

ఏప్రిల్ 14 ఖమ్మం నగరం గుట్టల బజార్, ఖానాపురం, ప్రశాంతి నగర్ నందు జెఎస్ఎస్ సెంటర్ నందు ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలతో డైరెక్టర్ రాధాకృష్ణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో డైరెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమసమాజ స్వాప్నికుడు న్యాయకోవిదులు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా యావత్ భారత దేశానికి ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఆయన స్ఫూర్తి తో మహనీయునికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నా ఆయనే ప్రపంచం గుర్తించి ఆయన పుట్టిన రోజును జ్ఞాన దినోత్సవం రోజుగా ప్రకటించింది ఆయనే ప్రపంచ జ్ఞాని భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మహాశయునికి ఏప్రియల్ 14 పుట్టిన రోజు శుభాకాంక్షలు జెఎస్ఎస్ డైరెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ, స్టాఫ్, రిసోర్స్ పర్సన్స్ శాంతి, జాస్మిన్, చాందిని, అరుణ అనిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నా బలం... నా అండ..... కార్యకర్తలే

## -మధిర బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వర

## -మోసం పూరితమైన మాటలు చెప్పిన కాంగ్రెస్ని చూసి ప్రజలు పునరాలోచన చేస్తున్నారు నామా

## -ఎన్నికల్లో ప్రతి పార్టీకీ గెలుపోటములు సహజం: వద్దిరాజు, తాతా మధు













**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాకు బలం అండ కార్యకర్తలు, నాయకులేనని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌వి ఎప్పుడూమాయమాటలే ఆయన విమర్శించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ప్రజలకు ఇవే మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అయితే ఇప్పుడు ఆ పార్టీ పాలనను చూసి ప్రజలు కూడా పునరాలోచిస్తున్నారని అన్నారు.  మధిర వాసవి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన పార్లమెంటు ఎన్నికల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఆరు గ్యారెంటీలంటూ చెప్పిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణ నుంచి బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఉన్నప్పటికీ ఇక్కడి ప్రజల సమస్యలపై ఏనాడూ పార్లమెంట్‌లో మాట్లాడిన సందర్భాలు లేవని విమర్శించారు. కేవలం తాను ఒక్కడినే అనేక సమస్యలపై మాట్లాడానని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించానని గుర్తుచేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు, గిరిజన యూనివర్సిటీ, అండర్ బ్రిడ్జిలు, ఓవర్‌బ్రిడ్జీలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసేందుకు ఎంతగానో కృషి చేశానన్నారు. దేశంలో ప్రతీ ఇంటికి నల్లా నీరు ఇచ్చిన రాష్ట్రం ఏదని పార్లమెంట్ లో నేను ప్రశ్నిస్తే తెలంగాణ అని సమాధానం వచ్చింది నేనే నని నామా నాగేశ్వరరావు అన్నారు.గత పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా తాను అధిక మెజార్టీతో గెలుపొందానని గుర్తుచేశారు. మరోసారి కూడా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను కార్యకర్తలు, ప్రజలు అద్భుత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, అంతకుమునుపు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ తొమ్మిది నియోజకవర్గాల్లో వేర్వేరు పార్టీలు గెలిచినప్పటికీ పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కట్టారని గుర్తుచేశారు. అందుకని ఈ సారి కూడా ప్రతి కార్యకర్తా పార్టీ అభ్యర్థిగా భావించి కష్టపడి పనిచేయాలని, ఖమ్మం పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**గెలుపోటములు సహజం: తాతా మధు**

ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఏ పార్టీకైనా గెలుపోటములు సహజమని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో అభివృద్ధి చేసిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ కూడా అహర్నిశలూ శ్రమించి తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలిపారని జ్ఞప్తికి తెచ్చారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచేది బీఆర్ఎస్ పార్టయేనని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి వచ్చే వారు వస్తుంటారని, పోయేవారు పోతుంటారని అన్నారు. వాళ్లను చూసి కార్యకర్తలు అధైర్యపడాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతిభవన్‌లో బంగారు బాత్‌రూంలు కట్టించారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారని అన్నారు. మరి అదే ప్రగతిభవన్‌లో ఇప్పుడు ఇక్కడి ఎమ్మెల్యే అయిన డిప్యూటీ సీఎం భట్టి నివాసం ఉంటున్నారని అన్నారు. మరి ప్రగతిభవన్‌లో బంగారు బాత్‌రూంలు ఉన్నాయో లేవో అనే విషయం వారికే తెలియాలని విమర్శించారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. అందరమూ కలిసికట్టుగా పనిచేసి నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

**నామా గెలుపు ఎంతో అవసరం: వద్దిరాజు**

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ నుంచి మొట్టమొదటిసారిగా గెలిచే సీటు ఖమ్మమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏదో ప్రయోజనం కలుగుతుందని ప్రజలు కూడా అనుకున్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక ఏ ప్రయోజనమూ లేకపోయిందని అన్నారు. దీంతో తాము మోసపోయినట్లుగా ప్రజలు కూడా బాధపడుతున్నారని అన్నారు. అందుకని ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామా గెలుపు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ కొండబాల కోటేశ్వరావు తాత మధు వద్దిరాజు రవిచంద్ర మున్సిపల్ చైర్ పర్సన్ లతా జయకర్ రంగశెట్టి కోటేశ్వరావు కనుమూరు వెంకటేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు మున్సిపల్ కౌన్సిలర్లు అరిగ రజిని శ్రీనివాసరావు మాధవి, కోన నరేంద్ర అబ్బూరి రామన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేత్కర్ ఆశయ సాధనకు కృషి చేయండి

## -బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ







**సూర్య (మేజర్ న్యూస్)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేత్క ర్ ఆశయ సాధనకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. అంబేత్కర్ జయంతి సందంర్భంగా ఆదివారం నగరం లోని బురదరాఘవపురం ప్రాంతంలో గల విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టే బోధించు, సమీకరించు, పోరాడు అనే స్పూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏళ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కొనసాగించా మన్నారు.ప్రజా పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకు న్నామని పేర్కొన్నారు.విద్యతోనే వికాసం వస్తుంది... వికాసంతోనే ప్రగతి వస్తుంది...ప్రగతి తోనే సమానత్వం వస్తుంది అన్న ఆయన ఆలోచనతో 1022 గురుకులాలు కేసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసు కున్నామన్నారు.అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం దళిత గిరిజన వర్గాల కోసం కేసిఆర్ ఏకార్యక్రమం ఏర్పాటు చేసినా... అవన్నీ కూడా అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవే నని తెలిపారు.అంబేత్కర్ స్ఫూర్తి తో ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపుచ్చారు.ఈ కార్యక్రమం లో జి. సంఘయ్య,టి.శ్రీను,ఎస్. సీతాలు,జీ. భరత్,టి.భద్రు,జీ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన

## - మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్









**తిరుమలయపాలెం మండలం సూర్య న్యూస్14.4.2024**

ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు మాట్లాడుతూతిరుమలాయపాలెం మండలంలో ఆదివారం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి దళిత, అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ గ్రామం తిరుమలాయపాలెం అంబేద్కర్ సెంటర్ కు బైక్ ర్యాలీ, రథ మహోత్సవంతో అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తిరుమలాయపాలెం నీలం కాగిత దండలతో సుందరంగా అలంకరించారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి ప్రభుత్వాలు ముందుకు సాగాలని పలువురు నాయకులు ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ చెందాలని, సామాజికంగా, ఆర్థికంగా, అందరినీ సమానంగా చూడాలనే గొప్ప ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం ముందుకు నడుస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు నామకరణం చేశారని, అంతేకాకుండా ప్రపంచమే అబ్బుర పరిచేలా 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి హైదారాబాద్ కు చారిత్రాత్మకమైనటువంటి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని ఆనందం వ్యక్తం చేశారు.నవభారత రాజ్యాంగ నిర్మాత అనగారిన వర్గాల పక్షాన నిలిచిన మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు.దేశంలో అంటరానితనం సామాజిక అసమానత నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడి జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొర్రెపాటి రమేష్ .పోలే పొంగు వెంకటేశ్వర్లు . కొమ్ము పూలే పగిడిపల్లి బాబు .చింతల నాగభూషణం. టేకుమట్ల బాబు. ముందడి ఇజ్రాయిల్. కొత్తపల్లి బాలాజీ. గంట కృష్ణ .తదితరులు పాల్గొన్నారు! గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు దళిత బహుజన నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.